Regd No. B 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

Estd 1926

File Copy
Director of Information and Public Relations, Hyd. A. P.
10413

సమితిపరిశీలకులపైకూడా పాక్ దళాలకాల్పులు

జమ్మూ, డిసెంబరు 29

పూంచ్‌రంగంలో నియమింపబడిఉన్న ఐక్యరాజ్యసమితి పరిశీలకుల పైననే నిన్న పాకిస్తానీ దళాలు కాల్పులు జరిపినట్లు అధికార సమాచారం అందింది. పాక్ దళాలు యుద్ధవిరమణరేఖ సమీపానికివచ్చి భారత గస్తీ కేంద్రంపై కాల్పులు ప్రారంభించగా సమితి పరిశీలకులువచ్చారు. నూర్జాట్ అనుచోటకూడా ఇలాగే కాల్పులుజరిగాయి. పరిశీలకులు అక్కడికి పోకుండగా వారికికూడా బులెట్లు తగిలాయి. భారతదళాల కాల్పులవల్ల ఇరువురు పాకిస్తానీలుచనిపోయారు తూర్పుపాకిస్తాన్ పైపుమండికూడా కాచార్ సిల్హెట్ సరిహద్దుల్లో 28 నుండి కాల్పులు జరుగుతున్నాయి. 26 న ప్రతిమించిన ఈ కాల్పుల్లో ఒక్కభారతీయుడు, 2 ఆవులు చనిపోయాయి.

నాగరాష్ట్ర శాంతిఒప్పందం మరో నెలపొడిగింపు

కోహిమా డిసెం 29: నాగరాష్ట్రంలో జనవరి 6 తో అఖరుకావలసి ఉన్న శత్రుచర్యల విరమణ ఒప్పందం ఫిబ్రవరి ఆరువరకు మూడోసారిగా పొడిగిస్తూ నేడు ప్రారంభమైన శాంతిచర్చల ప్రతినిధివర్గాలు నిర్ణయించాయి. నాగరాష్ట్ర శాంతిఒప్పందం ఈ ఉభయ ప్రతినిధివర్గాలకూ నేడొక పరిష్కార ప్రతిపాదనకావిస్తూ భారతరాజ్యాంగానికి బద్ధమై వ్యవహరించాల్సిందని నాగ విప్లవకారులకు రాజ్యాంగంమేరకు విప్లవకారుల ఆశలను తీర్చడానికి పూర్తిగా సుముఖం కావలసిందని శే ప్రజానీకి సూచించింది. ఉభయపక్షాల సుహృద్భావ కృషితో భారత యూనియన్‌లో భాగంగానే నాగవిప్లవకారులుకూడా తమరాజకీయాయాశల సాఫల్యానికి కృషి చేయవచ్చునని శాంతిబృందం ఆశించింది. ప్రత్యేక నాగరాష్ట్రపు డిమాండుతో సమస్య పరిష్కారంకాదని శాంతిబృందం భావించింది.

నంపుటి 17 సంచిక 345 • హైదరాబాదు 30—12—1964 బుధవారం • 4 పేజీలు 7 పైసలు

సామ్యవాదసమాజస్థాపనకై ఐక్యంగా శ్రామికుల ముందంజ

ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీపాండేపిల్పు

హైదరాబాద్, డిసెంబరు 29

దేశం నలుమూలల నుండి వచ్చిన కార్మిక నాయకులతో అతి తోలాహలముగా విమర్శాత్మక ప్రయోజనాత్మక చర్చలతో అంబేకర్‌నగర్‌లో ఈవేళ జరిగిన ఐ ఎన్. టి. యు. సి. విషయ నిర్ణయ సభయందు అధ్యక్షుడు శ్రీ కాశీనాథపాండే ప్రసంగిస్తూ దేశంలో సామ్యవాద సమాజస్థాపనకు శ్రామికవర్గమంతా లక్ష్యశుద్ధితో ఐక్యమై ముందడుగువేయాలని ప్రబోధించారు. దేశప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని నిర్మాణాత్మకగా కృషి చేస్తున్న ఐ. ఎన్. టి. యు సి. వాయకత్వాన స్వప్రయోజనాలను అధిగమించి కార్మికులంతా సామ్యవాద సమాజంవైపు నడక సాగించాలని మాజీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయి దేశాయి ఉద్ఘాటించారు.

రేపు మహాసభలో పరిశీలనకుగా ఈవేళ ఐ. ఎన్. టి. యు సి విషయ నిర్ణయ సభ పలు తీర్మానాల్ని ఆమోదించింది.

ఆహార ధాన్యాల వ్యాపార సంస్థ ద్వారా ధాన్య వ్యాపారాన్ని నిర్వహిస్తూ దీర్ఘకాల ప్రాతిపదికపై పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడమూ 800 మించిన కార్మికులు పనిచేస్తున్న ప్రతి సంస్థలో చవుక ధరల రేషన్ దుకాణాల యేర్పాటును చట్టము ద్వారానిబంధించడమూ అత్యవసరమని శేష్ఠాన్ని యిందుకై తక్షణ చర్యలు గయికొనాలని కోరుతూ నేడు తీర్మానము ఆమోదించబడింది. దైనందిన వసరాలకోసమే కాలాన్ని కార్మికుడు వ్యర్థం చేయాల్సివచ్చేట్లయితే ఉత్పత్తి దెబ్బ తింటుందని హెచ్చరించబడింది కూడా. ధాన్య వ్యాపారంలో ప్రైవేటు రంగాన్ని పూర్తిగా తొలగించి సహకార సంఘాల్ని ప్రోత్సహించాలని శ్రీ జి. వి. ఆంజనేయశర్మ [ఆంధ్ర] రేషనింగ్ కూడదని శ్రీ రామన్న (మైసూరు), ప్రస్తుత ఆహార విధానమే కొనసాగుతే శాంతిగెసు రి. చా. ని ఆశిస్తూ మరో తీర్మానాన్ని విషయ నిర్ణయసభ ఆమోదించి అప్పుడే బిల్లు పార్లమెంటు సంఘ పరిశీలనలోఉంది.

నేడు విషయ నిర్ణయ సభ ఉదయమూ, సాయంత్రమూ కూడా సమావేశమై తీర్మానాలు స్థిరపరిచింది.

సాయంకాల సమావేశములో వ్యవసాయ కార్మికులకు సంబంధించిన తీర్మానము కూడా ఆమోదించడం ద్వారా ఐ.ఎన్.టి.యు సి. కార్మిక రంగంలో ఒక సమగ్రతను సాధించింది.

ఉద్యోగభద్రతకు సంబంధించిన తీర్మానంలో ప్రతిక్షణచర్యల వ్యవహారాల్లో కార్మిక న్యాయస్థానాలు యజమానుల నిర్ణయాలను మార్చేఅధికారాలు కలిగిఉండాలని సూచించ

చివర చేత చూడుడు

మురికి కూపాలలో ఇంకా ఏడున్నర కోట్ల కుటుంబాలు

నాల్గో ప్రణాళికలో గృహ నిర్మాణ ప్రగతికై కేంద్ర మంత్రి శ్రీ ఖన్నా సూచనలు

చండీగఢ్, డిసెం 29

అతిక్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్న గృహ నిర్మాణ పథకాల ప్రగతిని సుగమపరిచేందుకు నాల్గో ప్రణాళికలో గట్టికృషి సాగాలని కేంద్ర గృహ నిర్మాణ శాఖల మంత్రుల మూడు దినాలసమావేశానికి అధ్యక్షతవహిస్తూ కేంద్ర గృహనిర్మాణాల శాఖ మంత్రి శ్రీ మెహర్చంద్ ఖన్నా హెచ్చరించారు. ప్లానింగ్ కమీషన్‌లో గృహ నిర్మాణ విభాగం సభ్యుడు శ్రీ ఎం. పి. ధాకర్ కూడా హాజరయ్యారు.

పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ రాంకిషన్ సమావేశాన్ని ప్రారంభిస్తూ రక్షణశాఖలలోని సిబ్బందికి మాజీసైనికులకు గృహవసతి కల్పనకు కేటాయింపులు జరగాలని సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో 114 లక్షల కుటుంబాలు, గ్రామ ప్రాంతాలలో 627 లక్షల కుటుంబాలు ఈ బాధకి అతినికృష్టంగా బాధితులని మురికి కూపాలలో నివసిస్తున్నట్లు తమ ప్రసంగంలో శ్రీ ఖన్నా పేర్కొన్నారు. నాల్గో ప్రణాళికలో గృహ నిర్మాణ కృషిని సమగ్రపరచవలసిన శ్రీ ఖన్నా మూడు ప్రతిపాదనలు చేశారు- అవి (1) రాష్ట్రాల్లోని అన్ని రకాల గృహ నిర్మాణ పథకాలను ఒకే శాఖ క్రిందికి తెచ్చి ఒకే కార్యదర్శి ఒకే మంత్రి అధీనంలోఉంచడం. (2) అన్నిరాష్ట్రాల్లోనూ ఈ పథకాల నిర్వహణకు హౌసింగ్ బోర్డుల ఏర్పాటు. కేంద్రములో కూడా ఇట్టి ఆలోచన ఉంది. (3) నాల్గో ప్రణాళిక నిమిత్తము మేలైన గృహ నిర్మాణ పథకాల్ని రాష్ట్రాలు తయారు చేసి పంపడం. భీమా సంస్థ నిధులే కాక ఈ పథకాలకై కేటాయించే నాల్గో ప్రణాళిక నిధుల్ని కూడా రాష్ట్రాలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. నాల్గో ప్రణాళికలో గృహ నిర్మాణ పథకాలకు 580 కోట్లు కేటాయింపు జరుగుతున్నట్లాయనచెప్పారు. (మూడో ప్రణాళిక కేటాయింపు 182 కోట్లు); గృహ నిర్మాణ పరిశ్రమలలో అధునాతన విధానాలను అభివృద్ధి పరిచి ప్రోత్సహించేందుకు 5 కోట్ల విదేశీద్రవ్యం కేటాయింపునకై కూడా ఆర్థిక శాఖను ప్లానింగ్ కమీషన్‌ను కోరాలని శ్రీ ఖన్నా సూచించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇటికాలమధుసూదన రావు కాల ధర్మం

-మా విలేకరి-

వరంగల్, డిసెం 29

ప్రముఖ తెలంగాణ కార్యకర్త, పార్లమెంటు సభ్యుడు నగు శ్రీ ఇటికాల మధుసూదన రావు [46] నేటి సాయంత్రం 5-55లకు స్థానిక గాంధిస్మారక ఆసుపత్రిలో కన్నుమూశారు.

ఆయన నుస్త్రిగా ఉన్నట్లు అది ఎక్కువయినట్లుతెలిసి రాష్ట్ర న్యాయ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వరంగల్ వచ్చి శ్రీ మధుసూదనరావు మరణించినప్పుడు వరకే ఉన్నారు ఈవార్త విన్నంతనే హైదరాబాద్ నుండి రిటెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి వరంగల్ వచ్చారు.

మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య పలువురు నగరప్రముఖులు వచ్చిచూసిభార్య శ్రీమతి అనసూయకు కుమారునికి తమసానుభూతిని తెలుపుతున్నారు.

శ్రీ మధుసూదనరావు ఆర్యసమాజము, ఆంధ్రమహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు ఉద్యమాల్లో పాల్గొని 1939, 1942, 1947ల్లో జైలుశిక్ష అనుభవించిన నాయకుడు. రజాకార్ల దుర్మార్గాలకు వారివల్ల హింసించబడి కొన్నాళ్లు అనారోగ్యం పాలైనారు కూడా. గత రెండు జనరల్ యెన్నికల్లోనూ మహబూబాబాద్ నియోజక వర్గంనుండి లోకసభకు ఎన్నికైనారు. ప్రభుత్వం ఏర్పాటులో తేధికారములో

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

హైద్రాబాద్ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ఆవరణ

(ఎగ్జిబిషన్ కార్యాలయ భవనం లోపల)

బ్యాంకు యొక్క తాత్కాలిక కార్యాలయం ప్రారంభించుచున్నందుకు సంతసించుచున్నారు

అన్ని విధములైన బ్యాంక్ వ్యాపారములు నిర్వహించబడును.

25వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం-హైద్రాబాద్

1964 డిసెంబర్ 30 తేదీ నుండి 1965 ఫిబ్రవరి 10 వరకు

(రజతోత్సవ సంవత్సరం)

1938 - 1965

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనపు రజతోత్సవము హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీచే నిర్వహించబడుచున్నది. అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో చేతివిశ్రమలు, కుటీర, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి మరియు పారిశ్రామిక ఆర్థికపురోభివృద్ధి ఏర్పాటుదృష్ట్యా ఉస్మానియా యూనివర్సిటీ పట్టభద్రులు యువకుల అభిలాషచే 1938 సంవత్సరంలో ప్రారంభించబడిన . సుమాయిషీ- మన్‌సుయేట్-ఇ-ముల్కీ ప్రతిపాదనలో ప్రచారము- భాగస్వాముల చేర్పుటకు పెట్టోలు ఖర్చులు భరించుటకు విరాళంద్వారా రు. 2-8-0 ల పెట్టుబడితో ప్రారంభించిన యీ ఉద్యమం నేడు మహోజ్వలముగా వ్యాప్తిచెందినది. ఒక చిన్న బీజమే నేడు మహావృక్షమైనది. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రములోని ఉత్పత్తుల పరిమితిలో వంద స్టాల్స్‌తో ప్రారంభించబడిన ప్రదర్శనం నేడు దేశవ్యాప్తంగా 1800 లకు పైగా గల స్టాల్స్‌తో బహుళార్థ సాధకమైన బృహత్తర ప్రదర్శనమైయున్నది. నేటి యీ ప్రదర్శనం దేశంలో ఒక గొప్ప వ్యాపారసంస్థ శాఖలుగా విలసిల్లుచున్నది. కారీ, పరిశ్రమలు మాధ్యమిక చిన్నతరహా పరిశ్రమ కుటీరపరిశ్రమలు, చేతివృత్తుల పురోభివృద్ధికి ప్రముఖ స్థానమైనది. పారిశ్రామిక వేత్తలకు తమ వుత్పత్తుల అభివృద్ధి ప్రదర్శనకు తగిన సదవకాశాన్ని యీ ప్రదర్శన కలుగజేయుచున్నది.

1938 సంవత్సరంలో హైదరాబాద్ యూనత్ రాష్ట్రపు ఆర్థికపరిశీలన చేయుటకు యువకులైన ఉస్మానియా పట్టభద్రవర్గం యీ ఉద్యమం దృష్ట్యా ప్రదర్శనా నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఒక రోజున ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ కార్యాలయంలో శ్రీ మహమ్మద్ అలీఖాన్, రాజా గురుదాస్ జాగీర్దార్, మహమ్మద్ అలీ, ఎమ్. ఎ లెక్చరర్ సిటీ కాలేజి, ఉస్మానియా యూనివర్సిటీ, శంకర్‌జీ, అసిస్టెంట్ అసెసర్స్ & కలెక్టర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రేమ్‌జీ లాల్‌జీ, మహమ్మద్ ఫరూఖ్, హెచ్. సి. ఎస్. అసిస్టెంట్ కమీషనర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు డాక్టర్ మహమ్మద్ గౌస్ హాజరై రాష్ట్ర ఆర్థికపరిశీలనా నిర్వహణకు అసోసియేషన్‌కు కావలసిన నిధుల హెచ్చింపునకు వివిధ సలహాల పరిశీలించబడియుండెను. పబ్లిక్ గార్డెన్స్‌లో నిజామ్స్ సిల్వర్‌జూబ్లీ నుమాయిష్ సందర్భంలో ఏర్పరచబడిన స్టాల్స్‌ను తీసివేయకుండావుంచి దానిలో మరోనుమాయిష్‌ను నిలయినంత తక్కువ ఖర్చుతో నిర్వహించే యెడల వాటినిల్వలవన్నీ కొన్నినిధులు నిల్వ చేయుటకు వీలగుననే ఉద్దేశ్యాన్ని శ్రీ మహమ్మద్ అలీ లెక్చరర్ వ్యక్తపరిచారు. ఈ ఉద్దేశ్యాన్ని శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ బార్-ఎట్-లా ద్వారా అప్పటి హైదరాబాద్ ముఖ్యమంత్రికి తెలిపి అట్టి నుమాయిషును ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సమావేశంతో ప్రారంభించుటకు యేర్పాట్లు జరిగెను. మొదటి ఎగ్జిబిషన్ కమిటీకి ఉస్మానియా యూనివర్సిటీ సిటీకాలేజీ లెక్చరర్ అయిన శ్రీ మహమ్మద్ అలీ అధ్యక్షుడుగాను, శ్రీ శంకర్‌జీ మొదటి కార్యదర్శిగా ఎన్నుకోబడిరి ఎగ్జిబిషన్‌కమిటీకి శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ బార్-ఎట్-లా, రాజాగురుదాస్, శ్రీ ప్రేమ్‌జీ లాల్‌జీ, మహమ్మద్ ఫరూఖ్, హెచ్.సి.ఎస్. శ్రీ అబుల్ రహమాన్, శ్రీ ఖాజా హమీద్ అహమ్మద్‌లు సభ్యులుగా ఎన్నుకోబడిరి. మొదటి ప్రదర్శన పథకము, అభివృద్ధి పనుల నమూనాను శ్రీ ఖాజా హమీద్ అహమ్మద్ తయారు చేసిరి.

ప్రప్రథమముగా వంద స్టాల్స్‌తో ముల్కీ నుమాయిష్‌ను పబ్లిక్ గార్డెన్స్‌లో 1848 ఫసలీ అజారీలో (1938 అక్టోబరు లో) అగ్రహారపైదరీలో ప్రారంభోత్సవం జరుపబడినది.

ఎగ్జిబిషన్ ప్రదేశంలో శానిటరీ పరిశుభ్రత నిర్వహణకై కొంత స్టాఫ్‌ను మార్చుచేయుట ద్వారా ఎగ్జిబిషన్ కమిటీ మాతన ఏర్పాటుకు అప్పటి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపల్ కమిషనర్‌గా ఉన్న (ప్రస్తుత గుజరాత్ గవర్నర్) నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ బహద్దుర్ కొన్ని యిబ్బందులకు గురికావలసి వచ్చెను. శ్రీ ప్రేమ్‌జీ తమ స్వంత బాధ్యతలపైన స్టాల్స్ నిర్మాణమునకు కంట్రాక్టుపరిహించి ఎంతో సేవ చేసియున్నారు. ఈ ప్రదర్శనం జరువాత సంవత్సరాలలో అత్యంత అభివృద్ధికరమయిన మార్పుల ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొనేటట్లు ఏర్పాటు చేయబడియున్నది, పది సంవత్సరాల తరువాత ఖర్చులన్నీ పోను రు 4000 ఎగ్జిబిషన్ కమిటీకి ఆదాయం చేకూర్చబడింది. ప్రతి సంవత్సరం అనేక మార్పుల ద్వారా ఆదాయం కూడా అభివృద్ధిచెందుతూ ఉన్నది.

రెండవ ముల్కీ నుమాయిష్ భారీఎత్తున నిర్వహించబడినది. నిజాం ఈ ప్రదర్శనను తిలకించిన తరువాత ప్రతి సంవత్సరం ఒక నెలరోజులు ఈ ప్రదర్శనను కొనసాగించవలసిందిగా ఎగ్జిబిషన్ కమిటీకి సలహాయిచ్చి 1946 సంవత్సరం వరకు మంచి ఉత్సాహాన్ని చూపించి 1941 సంవత్సరము నుండి వారంరోజుల్ప వముల జరిపియున్నారు. 1948 సంవత్సరంలో హాస్ప్రాఫిట్ డిస్ట్రిబ్యూటింగ్ బాడీగా హైదరాబాద్ కంపెనీలచట్టం 26 వ ఆర్టికల్ కింద ఎగ్జిబిషన్ కమిటిని (ప్రస్తుతం కేంద్ర డిప్యూటీ మంత్రి) అప్పటిలో వాణిజ్య పరిశ్రమల శాఖాధికారిగా వున్న శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ దీనిని రిజిస్టర్ చేయించియున్నారు. ఎగ్జిబిషన్ సొసైటి తిరిగి 1956 లో ఇండియన్ కంపెనీలచట్టం కింద రిజిస్టర్ చేయించబడినది. 1947, 48 సంవత్సరములలో హైదరాబాద్ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం అనిశ్చయ పరిస్థితులలో వున్నందువల్ల యీ ప్రదర్శనం జరుపబడలేదు. 1949 లో ఎగ్జిబిషన్ సొసైటి రు అనేక అత్యధిక వుత్పత్తుల అభివృద్ధిచేసి దేశవ్యాప్తమైన బహుళార్థసాధక ప్రదర్శనముగా దీనిని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనముగా మార్చియుండిరి ఆ సంవత్సరం అప్పుడు ఇండియాగవర్నర్ జనరల్‌గా వున్న శ్రీ సి. రాజగోపాలాచారిచే ప్రారంభోత్సవం జరుపబడినది. మొట్టమొదటి ముల్కీ నుమాయిష్‌కు కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ శంకర్‌జీ తిరిగి తొలి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనమునకు కార్యదర్శిగా ఎన్నికగుట సంతోషప్రదమయిన విషయం.

ప్రాథమిక దశలో పబ్లిక్ గార్డెన్సులో ప్రారంభించియున్న యీ ప్రదర్శనం పరిమితమైన ప్రదేశములో కొనసాగించుటకు వీలుకానందున అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ మీర్జాఇస్మాయిల్ గారి సలహాపైన ప్రస్తుతంఉన్న 88 ఎకరముల ప్రదేశమునకు మార్చబడినది. తరువాత మొదటి ప్రదర్శనాన్ని 50 వేల మంది దర్శించియుండిరి. రు. 1,00,000 ఆదాయం చేకూర్చుచున్నట్టిది క్రమక్రమముగా పురోభివృద్ధి చెందుతూ ఇప్పుడు 15 లక్షల ప్రజలు దర్శించుచు సుమారు కోటి రూపాయలకు పైగా ఆదాయాన్ని ఇచ్చుచున్నది. ఎగ్జిబిషన్ సమయంలో ఉద్యానవన ప్రదర్శన, పశు ప్రదర్శన, శునక ప్రదర్శన, కోళ్ళ ప్రదర్శన, కళాకారుల పోటీల యేర్పాటుచేసి ఉత్తమ బహుమతి ప్రదానం జరుపబడుచున్నది. పారిశ్రామిక ప్రదర్శనలు కూడా నిర్వహించబడుచున్నవి. పారిశ్రామిక ప్రదర్శనలు కూడా నిర్వహించబడుచున్నవి. జాతీయ క్రీడాకారుల నాహ్వానించి స్త్రీ పురుషులకు క్రీడాపోటీలు మేజర్ టోర్నమెంట్స్ సదరన్ ఇండియా బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్పులు కూడా యేర్పాటు చేయబడుచున్నవి.

ఎగ్జిబిషన్ సొసయిటిచే కమలా నెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్ మరియు వనితా మహా విద్యాలయం అనే రెండు విద్యాసంస్థలు నిర్వహించబడుచున్నవి. ఇండియాలో ప్రారంభించబడిన సంస్థలలో గరల్స్ పాలిటెక్నిక్ సంస్థ ప్రథమస్థానాన్ని అలంకరించియున్నది. ఈ బహుళార్థ సాధకమయిన ఈ సంవత్సరపు రజతోత్సవ ప్రదర్శనానికి కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభోత్సవం చేయుదురు.

ప్రదర్శనం 40 రోజుల కార్యక్రమం దిగువ పొందుపరుచబడినది

1. మహిళలరోజులు: జనవరి 7, 13, 21, 28, ఫిబ్రవరి 5 తేదీ.
2. పశు ప్రదర్శనం: జనవరి 10, 11 తేదీలు.
3. శునక ప్రదర్శనం: జనవరి 16, 17 తేదీలు.
4. రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు: జనవరి 26.
5. కోళ్ళ ప్రదర్శనం: జనవరి 27, 28, 29 తేదీలు.
6. ఆర్మీ రోజు: జనవరి 27.
7. గాంధీ వర్ధంతి: జనవరి 30 ఎగ్జిబిషన్ మూసియుంచబడును.
8. ఉద్యానవన ప్రదర్శనం: ఫిబ్రవరి 1, 2, 3 తేదీలు.

లివారం

ప్రతివారికి వినోదాన్నిచ్చే
మహత్తర చిత్రం
హోవర్డ్ హోక్స్ సమర్పించు:

హాటారి

క్రిస్మస్ సెలవుల వినోద కాలక్షేపానికి
మీ అప్పులైనవారికి హాటారి టికెట్‌ను
క్రిస్మస్ బహుమతిగా యివ్వండి.
మీ పిల్లలతో చూడండి! స్వంత పిల్లలు
లేని యెడల స్నేహితుల పిల్లలను
తీసుకొనివచ్చి పూర్తి వినోదాన్ని
పొందండి.
క్రిస్మస్ వారమునకు నేడే బుక్
చేసుకోండి.
ప్రతిరోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30
ప్లాజా-సికింద్రాబాదు

9వ వారం

తా: ఎన్ టి. రామారావు, అంజలి,
రాజనాల, రేలంగి, గిరిజ, గుమ్మడి
రీగల్-సైదాబాద్
ఆటలు: 6-30, 9-30
సెలెక్టు-బాలారం
ఆటలు: 2-30, 6-00, 9-30.

6వ సంయుక్త వారం
షమ్మీకపూర్, సాధన
నటించిన
శరవణ ఫిల్మ్స్ సమర్పించు:
రాజ్‌కుమార్
(ఈస్టుమన్ కలర్)
సహాయనటులు: పృథ్వీరాజ్, ప్రాణ్,
ఓకప్రకాష్, రాజేంద్రనాథ్,
బాబులు.
సంగీతం: శంకర్-జైకిషన్.
ప్రభాత్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
దీపక్-హైదరాబాద్
అన్ని థియేటర్లలో
ప్రతిరోజు: 8-00, 6-15, 9-30
మరియు గుల్బార్ తీరందాజ్
బీదర్ గుల్బర్గా
సాదియా-భాగ్యనగర్

13వ వారం

తా: కాంతారావు, రాజనాల,
రాజశ్రీ, గీతాంజలి, జయంతి.
రాహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ అమీర్‌పేట
ఆటలు 6-00, 9-30
3వ వారం!
ప్రభాత్-నిజామాబాద్
—పూర్ణ రిలీజ్.

చాంద్రమాన క్రోధి సంవత్సర మార్గశిర
బహుళ ద్వాదశి రా 6-39
అనూరాధ పూర్తి ఉ 10-41 మొ:
12-28 వరకు
(శాలివాహన శకము: 9-10-1886)
30-12-1964 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

30-12-1964
బుధవారము

కేంద్ర ఆర్థిక మంత్రి అభిప్రాయాలు

—×—

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు రెండు రోజుల క్రిందట ఢిల్లీలో ఒక పత్రికా ప్రతినిధితో మాట్లాడుచు మన దేశపు ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ విషయాలమీద తమ అభిప్రాయాలను ప్రకటించినారు. రేపటితో పూర్తి కానున్న 1964 వ సంవత్సర ఆర్థిక పరిస్థితిని గూర్చి, ఎల్లుండితో ప్రారంభము కానున్న 1965 వ సంవత్సరములో భారత దేశపు ఆర్థిక వ్యవస్థ యెదుర్కొనగల సమస్యలను గూర్చి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు వివరమైన అభిప్రాయాలను వెల్లడిచేసినారు; గడచిన సంవత్సరము, రానున్న సంవత్సరాల ఆర్థిక పరిస్థితిని గురించియే గాక మరి మూడు నాలుగు సంవత్సరాలు వెనుకకు వెళ్ళి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలపు రెండవ భాగములోని కార్యకలాపాల మీద గూడ శ్రీ కృష్ణమాచారి గారు వ్యాఖ్యానించినారు కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు వెల్లడిచేసిన యీ అభిప్రాయాలు, యీ వ్యాఖ్యలు మన ఆర్థిక పరిస్థితిని సమీక్షించడానికొరకు తోడ్పడగలవని చెప్పవచ్చును.

మన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఉత్తర భాగములో చాల అవకతవకలు జరిగినవని, ప్రత్యేకించి యీ కాలపు పారిశ్రామిక కార్యక్రమాలు బాగా విఫలమైనవని కృష్ణమాచారి గారు అభిప్రాయపడినారు; ద్వితీయ ప్రణాళిక చివరి భాగములో ధరలను అదుపులో పెట్టడానికి అకుంఠితమైన ప్రయత్నాలు జరుగలేదనిగూడ కృష్ణమాచారి గారు అన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరికాలములో యెదురయిన వైఫల్యాన్నిగాని, అవకతవకలనుగాని ప్రణాళికా రచయితలు తమ దృష్టిలోనికి తీసుకొనలేదని అందువలననే యీ రోజు ఆర్థిక పరిస్థితి యింత క్లిష్టముగా నున్నదని, ప్రణాళికా రచయితలు రెండవ ప్రణాళికాకాలపు లోపాలను గమనించినందువలన తృతీయ పంచవర్ష ప్రణాళిక బిగువు లేనిదిగా తయారయినదని శ్రీ కృష్ణమాచారిగారు విశదము చేసినారు. నిజానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలము నాటి సంగతి యెటున్నప్పటికిని యిటీవల కొంత వాస్తవిక దృక్పథము అవలంబించి కొత్త పటిష్టమైన విధానమును అమలు జరపినచో పరిస్థితులు యింత అయోమయముగా ఉండెడివి కావు.

మొత్తముమీద గడచిన సంవత్సరాలకంటె రానున్న సంవత్సరాన్ని గురించి ఆలోచించడము వలన ప్రయోజనము కలుగగలదు. భారత ఆర్థిక వ్యవస్థ కొరకు రానున్న సంవత్సరము చాల క్లిష్టమైన సంవత్సరమని, రానున్న సంవత్సరములో పరిస్థితులు బాగుపడవలెనన్నచో సరియైన నిర్ణయాలను తీసుకొనవలసి యుండునని కేంద్ర ఆర్థిక మంత్రిగారు అన్నారు. సవ్యమైన నిర్ణయాలను తీసుకొని, సరియైన మార్గములో దేశానికి సారథ్యము వహించుటకుగాను ప్రజలు తమ ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించినారు. సరియైన నిర్ణయాలను తీసుకొనడములో వెనుకముందులాడవలసిన అవసరములేదు. ఈ రోజు అన్నిటికంటె ముఖ్యమైన సమస్య ధరల పెరుగుదల; ధరలు పెరుగుతున్నవిగాని తగ్గడము లేదు. ధరల పెరుగుదల సమస్య చాల ముఖ్యమైనదని కృష్ణమాచారి గారుగూడ తెలిపినారు. ధరల పెరుగుదల వలన యిప్పటికే ద్రవ్యోల్బణము యేర్పడినది; ధరలను అరికట్టలేక పోయినచో ద్రవ్యోల్బణము మరింత విషమ స్వరూపము దాల్చగలదు. పంటలు పుష్కలముగా పండినవని ఒకవైపున ప్రభుత్వము ప్రకటించినప్పటికిని మరొక వైపున ఆహార ధాన్యాలే లభ్యము కాకపోయినచో పరిహాసాస్పదముగా నుండగలదు. అందువలన శ్రీ కృష్ణమాచారి గారు చెప్పినట్టు సరియైన నిర్ణయాలు తీసుకొనబడగలవని, ఆ నిర్ణయాలు సక్రమముగా అమలు కాగలవని తద్వారా ధరల పెరుగుదలను అరికట్టుట సాధ్యము కాగలదని ఆశించుచున్నాము.

—

తూర్పు పాకిస్తాన్ హిందూ నాయకుల అరెస్టు

ఢాకా, డిసెం 29

తూర్పుపాకిస్తాన్ మాజీమంత్రి శ్రీ ధీరేంద్రనాథ దత్తాను ఆయనస్థలమైన కోమిల్లాలో నిన్న ప్రజాభద్రతాచట్టం క్రింద అరెస్టుచేశారు. ఈమాసం మొదట్లోనే మరో మాజీ మంత్రి శ్రీ మనోరంజన్ ధార్‌ను అరెస్టుచేసి ఇంకానిర్బంధంలోనే ఉంచారు.

అధ్యక్ష ఎన్నికముందు ఈ అల్పసంఖ్యాకవర్గ ముఖ్యుల అరెస్టులు ఎన్నికల నిష్పాక్షిక వ్యవహారణపట్ల హిందూ మైనార్టీ ప్రజలకు నిరాశను కలిగిస్తాయని భావించబడుతున్నది.

—

ప్లానింగ్ కమీషనుకు సలహా ఇవ్వడానికి కార్మిక మండలి

బరోడా, డిసెం 29

చతుర్థ పంచవర్ష ప్రణాళిక పై ప్రణాళిక సంఘానికి సలహాఇవ్వడానికి ఈసంఘం ఒక కార్మిక సలహామండలిని నెలకొల్పడానికి ఉద్దేశించినదని ప్రణాళికా సంఘం సభ్యుడు ప్రొఫెసర్ వి.కె.ఆర్.వి. రావు నిన్న ఇక్కడొక సమావేశంలో వెల్లడించారు.

సాంఘిక సంక్షేమం, సామ్యవాద ఆర్థిక వ్యవస్థానిర్మాణంలో కార్మిక వర్గాల పాత్రవంటి సమస్యలపై తమ మండలి సలహాను పొందాలన్నఉద్దేశ్యముతో ఇది ఏర్పాటుచేయబడుతున్నదని ప్రొఫెసర్ రావు చెప్పారు.

యువక లైసెన్సుట్టి ఆర్థిక శాస్త్రవేత్తలు కార్మిక సమస్యల్లో అత్యంత ఆసక్తి కనపర్చాలనిరావు తెలిపారు. భారతీయ విశ్వవిద్యాలయాల్లో కార్మిక ఆర్థిక విషయాలపై ప్రత్యేక విజ్ఞానం సాధించడానికి ఎక్కువప్రోత్సాహం ఇవ్వాలని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషను తగు ఆర్థిక సహాయం ఇస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపర్చారు.

—

రు. 40 లక్షల టాంకో కేబిల్ ఫ్యాక్టరీ

ఎర్నాకులం, డిసెం 29

కెనడా సహకారముతో ఇక్కడికి పదిమైళ్ళదూరంలోఉన్న ఇరిమ్‌పానములో నలభైలక్షల రూపాయల వ్యవయంతో నెలకొల్పబడిన టాంకో కేబుల్ ఫ్యాక్టరికి కేంద్రపరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. యమ్ థామస్ నిన్న ప్రారంభోత్సవము చేశారు.

ఇంజనీరింగ్ సామగ్రిల ఎగుమతుల హెచ్చింపు

దేశ ఆర్థికస్థితిని అభివృద్ధి పరచడంలో కీలకపాత్రను వహిస్తాయని శ్రీసింగ్

కలకత్తా, డిసెం 29

మన దేశపు ఎగుమతివ్యాపారంలో ఇంజనీరింగ్ సామగ్రి కీలకపాత్రను వహించగలదని కేంద్ర పరిశ్రమలు భారీఇంజనీరింగ్ శాఖల మంత్రి శ్రీటి.ఎన్ సింగ్ ఇక్కడ పేర్కొన్నారు

ఇంజనీరింగ్ సామగ్రిల ఎగుమతి ప్రోత్సాహక కౌన్సిల్ 9 వ వార్షిక సాధారణ సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ శ్రీసింగ్ ఈస్థ నిర్వహిస్తున్న పనిని ప్రశంసించారు. ఇంజనీరింగ్ సరుకుల ఎగుమతులవల్ల దేశఆర్థికస్థితి అభివృద్ధికి దోహదం లభిస్తున్నదన్నారు. భారతదేశం వివిధదేశాలకు ఎగుమతులు తీవ్రగతిన పెంచాలన్నారు. మనము ఈఏడు రు. 88 కోట్ల విలువచేసేఆహార ధాన్యాల దిగుమతి చేసుకున్నామని మన దిగుమతులకు తగ్గట్టుగా ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధిపరచుకోవాలన్నారు. మనం విదేశాలనుండి తెచ్చుకున్న అప్పులు మరియు వాని వడ్డీ బాకీలు చెల్లించవలసినదిగూడా చాలా ఉన్నదని ఆదృష్టితోకూడా ఎగుమతుల పెంచాల్సిఉన్నదన్నారు. మన దేశములోని ఇంజనీరింగ్ మరియు ఇతర పరిశ్రమలు ఇందుకై తోడ్పడాలనివిజ్ఞప్తి చేశారు.

—

సమితి ప్రధాన ప్రతినిధులతో సాకీ చర్చలు

పరిస్థితి పరిష్కారాని కృషి

ఐక్యరాజ్యసమితి, డిసెం 29

ఐక్యరాజ్యసమితికి ఋణగ్రస్తమైన దేశాలకు సంబంధించి ప్రస్తుతం నెలకొన్న క్లిష్ట పరిస్థితిని పరిష్కరించే ప్రయత్నంలో జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు అవెక్సీ క్వాసన్ సాకీ నిన్న నలుగురు ప్రధాన ప్రతినిధులతో సమావేశమయ్యారు.

సోవియటు ప్రతినిధి డాక్టరు నికోలయ్ ఫెడరెంకో, కెనడా ప్రతినిధి పాల్ ట్రిస్లేనీ మాలీ జోర్డాన్ దేశాల ప్రతినిధులను ఆయన వేర్వేరుగా కలుసుకున్నారు. ఈ చివర పేర్కొన్న రెండు దేశాలూ ఈ విషమ పరిస్థితిలో కీలక స్థానాన్ని వహించి ఉన్నాయి కూడా.

కాంగో, మధ్యప్రాచ్యంలో శాంతి నిర్వాహక కార్యక్రమాలకు అయిన వ్యయంలో తమ వాటాను చెల్లించడానికి రష్యా, మరికొన్ని దేశాలు తిరస్కరించాయి.

—

జర్మనీ మందులకు మంచి గిరాకీ!

ఫ్రాంకుఫర్టు, డిసెం 29

పశ్చిమ జర్మనీ మందుల పరిశ్రమ తిరిగి తన ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంటున్నది. గత ఏడాది 750 మిలియను డాలర్ల కిమ్మతుగల మందులు తయారు కాగా 200 మిలియనుల డాలర్ల విదేశాలకు ఎగుమతి జరిగింది. విదేశాలకు మందుల ఎగుమతి నానాటికి హెచ్చుతున్నది. అందులో మాటికి 20వంతులు ఆసియాకు, ముఖ్యముగా జపాన్‌కు మాటికి 66 వంతులు ఎగుమతి అవుతున్నవి ఆఫ్రికా, సమీప ప్రాచ్యాలలో కూడా ఈమధ్యనే గిరాకీ హెచ్చింది. ఇక ఐరోపాలో కూడా తగిన మార్కెట్ లభించడంతో ఆపరిశ్రమ పూర్వ స్థానాన్ని పొందింది.

-యు-పి-ఎస్-

—

శిల్ప కాంగ్రెస్

విజయవాడ, డిసెం 29

విజయవాడ జూబిలీహాలులో జనవరి 4వ తేదీన రాష్ట్ర అఖిలభారత శిల్ప పారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశము, సర్వసభ్య సమావేశము, మహాజన సభలు జరుగును. నూతన ఎన్నికలు జరుగును. స్వర్ణ నియంత్రణ బిల్లును సమర్థిస్తూ భావి కర్తవ్యము నిర్ణయించబడునని కార్యదర్శి తెలుపుతున్నారు.

నలబోటి కార్యదర్శి

—

నెహ్రూ జులాజికల్ పార్కులో పోలీసు బ్యాండు

హైదరాబాద్, డిసెం 29

నెహ్రూ జులాజికల్ పార్కులో పార్కుకు వచ్చేజనం ప్రయోజనార్థము ప్రతి ఆదివారం సా. 4-00 గంటల నుంచి సా. 6-00 గంటలవరకు పోలీసు బ్యాండు వాద్యకార్యక్రమం జరుగుతుంది.

పశ్చిమ జర్మనీ వనితలు

సిద్ధంగా ఉండే వివిధ ఉద్యోగ అవకాశాలు

బాంబర్గు, డిసెం 29

జర్మను యువతుల గిరాకీ విమానాలలో హోస్టెస్‌లు, స్టూవర్డుస్‌లు, టి. వి. ఎనౌన్సర్స్, దుకాణాలలో విక్రయదారులు, మోడల్సు వగైరా ఉద్యోగాలలో హెచ్చుగా వుంది. ఫ్యాషనులకు, వివాహాలకు కూడా వారిదే పైచేయి. మాతృస్వభావం, గృహిణి లక్షణాలు, అభిమానం, విజ్ఞత, సేవాభావం వగైరాలు జర్మను యువతులలో హెచ్చుగా వుండడమే దీనికి కారణం.

ప్రపంచంలోని ప్రముఖ ఫొటోగ్రాఫర్లు, ఫ్యాషన్ డిజైనర్లు, ఫిల్ము డైరెక్టర్లు రెండు మూడు సంవత్సరాలుగా గమనించడం ప్రారంభించిన అంశాన్ని అమెరికా వారపత్రిక "టైమ్" కొన్ని నెలలకిందటనే తెలుసుకొనగలిగింది. అది "యువతి సౌందర్యం" అన్నటనుంచి అనేక పచరణలో కానవచ్చే సంగతి "జర్మను మహిళలు అతి సుందరులు" అని చిరకాలంగా విదేశాలలో గుర్తింపుపొందాలని ఎదురుచూస్తున్న జర్మను మహిళలకు ఇది సంతోషం కలిగించింది. లావుగా, వికారంగా, మొండిగా జర్మను గృహిణి వుంటుందని చిరకాలంగా వున్న పేరును ఈ మధ్యనే ఒక ఇంగ్లీషు పత్రిక సంపాదకురాలు పునరుద్ఘాటనచేసి వుండటంగమనార్హం.

కొంతకాలం కిందటవరకు లొడ్డుగా వుండే జర్మన్ మహిళ కారుబడ, దాని ముడుతలతో బరువైన పొట్టిజాళ్ళతో అతిగా సామాన్యంగా కానవచ్చేది కాని సుమారు 100,000 మంది అమెరికా సైనికులు మాత్రం చక్కని, సన్నని యువతులను వివాహం చేసుకున్నారు. అయినప్పటికి మ్యూనిక్, హాంబర్గు, బెర్లిన్‌ల కారుజాళ్ళ సుందరీమణులు ముందుగా ప్రతికల ముఖ పత్రసుందరులుగా, ఫ్యాషన్ హౌస్‌లు, ఫిల్ము రోల్సు, ఫిల్ము నాయకులకు అభిమానులుగా రోం, ప్యారిస్, లండన్, న్యూయార్కు, హాలీవుడ్‌ల అభిమానాన్ని సంపాదించిన తర్వాతగాని "పశ్చిమ జర్మనీ సౌందర్యం "మంచి ఎగుమతి వస్తువు" అనేవిరుదును సంపందించుకొనలేదు.

అయితే పశ్చిమ జర్మనీ యువతులు రోం, ప్యారిస్‌నగరాలలో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. అందువల్లనే కొన్ని వేలమంది ఫ్యాషన్ హౌస్‌లకు కళాకారులకు "మోడల్సు"గా అవసరమయ్యారు. ఇందుకు తగిన వారు విశ్వవిద్యాలయాలలోను, కాఫీ మందిరాలలోను, ఆఫీసులలోను లభించగలరని వీటి అర్గనైజర్లు వీటి అర్గనైజర్లు తెలుసుకోగలిగారు. ఇందుకు జరిగే అన్వేషణలో విదేశీయులు కూడా చేరారు. సాలుకు 150 మంది విదేశీ స్టూవర్డెస్‌లను నియమించే అమెరికా పి. ఎ. ఎ. విమాన సర్వీసుల కంపెనీవారు, తమకు కావలసిన అభ్యర్థులను పశ్చిమ జర్మనీలో పొందగలిగారు. ప్యారిస్‌లోని ప్రసిద్ధమైన విశ్రాంతి కేంద్రంలో జగద్విఖ్యాతమైన బ్లూ బెల్ యువతులను పూర్వపు రోజులలో ఇంగ్లండు నుంచి ఎన్నికచేసి రప్పించేవారు. కాని ఇప్పుడు వీరిలో అయిదవ వంతుమంది పశ్చిమ జర్మనీ వారుగా వున్నారు. "ఫ్రెంచ్ యువతి ప్రతినిధిగా" ఈమధ్యనే 21 సంవత్సరాల వయస్సుగల మోడల్ వృత్తిలో గల ఒకామెను ఎన్నికచేశారు. కాని ఆమె వాస్తవానికి హైదల్ బర్గులో జన్మించింది. పేరు-రినేటీ బ్రోజెల్.

న్యూయార్కు నగరములో వున్న ప్రసిద్ధమైన పశ్చిమ జర్మనీ మోడల్సును మీరెంత సంపాదిస్తున్నారని ప్రశ్నించగా ఒకరు రోజుకు 150 డాలర్లు అని, మరొకరు గంటకు 60 డాలర్లు అని చెప్పారు. నటీమణి ఎల్కి సోమబుకు (వారం రోజుల షూటింగ్ వ్యవధికు 600 డాలర్లు కేవలము ఖర్చులకింద తెల్లిస్తారు. ఆమె తన మొదటి మూడు చిత్రాలమీద 2½ 000 డాలర్లు సంపాదించింది ఆతరువాత ఆమెకు ఇవ్వజూపిన మొత్తాలతో పోల్చిచూస్తే ఇది స్వల్ప మొత్తం అనక తప్పదు.

ఇలా వివాహ రంగంలోను, కళా రంగంలోను జర్మన్ యువతుల విజయానికి కారణమేమిటని ప్రశ్నిస్తే అందంగా కనిపించడమేనని విదేశాల సౌందర్య నిపుణులు చెబుతారు మాతృస్వభావం, గృహిణిలక్షణాలు, విశ్వాసము, సేవాభావము వగైరా లక్షణాలను పూర్వం అవహేళనము చేసేవారు. కాని ఇప్పుడు అవి చాలా హర్షణీయంగా భావిస్తున్నారు. వీనికి తోడు జర్మన్ యువతులు చాలా తెలివైన వారని కూడా ఇప్పుడిప్పుడే తెలుసుకున్న అమెరికా జర్నలిస్టులు ఆశ్చర్యపోతున్నారు. అందమయిన చురుకైన ఇద్దరు మహిళలు-పాడ్డా హీరరు ఆనీమేరీ రెంజరులు ఇప్పుడు పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యులుగా వున్నారు ప్రపంచ సుందరిగా ఒకప్పుడు ఎన్నికైన పెటా షూమన్ ఇప్పుడు టి.వి-అనౌన్సరుగా వుంటూ వైద్య పరీక్షకు చదువుతూ వుంది.

పశ్చిమ జర్మనీ యువతులలో 20-40 సంవత్సరాలలోపు వయస్సుల వారిలో పెక్కుమంది ఏదో ఒక వృత్తిలో వుంటున్నారు పిల్లలపోషణ గృహ నిర్వహణతోడు అభిరుచికోసము ఏదో ఒక ఉద్యోగములో చేరతారు. అదీగాక పశ్చిమ జర్మనీ మహిళలు ఈనాడు తమ పొరుగు దేశీయులైన ఫ్రెంచి వనితలంటె హెచ్చుగా దుస్తులకు, అలంకరణలకు ఖర్చులు చేస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు

-యు- పి- ఎస్-

బోధనాభాషగా ఇంగ్లీషుస్థానే హిందీ అమలు

జాగ్రత్తగా జరుపాలని పటాస్కరు

జబ్బల్పూరు, డిసెం 29

విశ్వవిద్యాలయస్థాయిలో బోధనాభాషగా ఇంగ్లీషుమార్పు జాగ్రత్తగా క్రమబద్ధంగా జరుగవలసి వుందనీ, జాతీయ ప్రయోజనాలకు విఘాతంకలిగించే పరిణామాలపట్ల జాగరూకత వహించాలని మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ హెచ్. వి. పటాస్కర్ అన్నారు.

ఇంగ్లీషుస్థానే దేశంలో అత్యధిక సంఖ్యాకుల భాషయైన హిందీని ప్రవేశపెట్టగలుగవచ్చునీ, అయితే అలాచేసే ముందు, "అందిస్థాయిని భాషసాగనట్లిత్తి మెరుగువర్చవలసి వుంటుందనీ శ్రీ పటాస్కర్ ఇక్కడ జబ్బల్పూరు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవములో చెప్పారు.

దాన్ని ప్రవేశపెట్టడానికి గైకొనే సమయాన్ని నిరంతర పరిశ్రమవల్ల తగ్గించగలవచ్చని ఆయనఅన్నారు

ఈమధ్యకాలంలో గైకొనబోయే వర్యలను గూర్చి జాగ్రత్తగా ఆలోచించి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవలసి వుంటుందని శ్రీపటాస్కర్ చెప్పారు.

—

ఆస్పత్రులలో పనిచేసే వైద్యసిబ్బంది

అసంతృప్తి కారణాల తొలగించాలని అభ్యర్థన

కాకినాడ, డిసెం 29

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యసిబ్బందిలో అసంతృప్తి పెరగడానికిగల కారణాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచారించాలని భారత వైద్యసంఘ కేంద్రసమితి కోరింది

ఆస్పత్రులలో పనిచేసే వైద్యసిబ్బందికి వారిబాధ్యతలతో నిమిత్తము లేకుండా ఉచిత వైద్య సౌకర్యాన్ని కల్పించాలని నెలకు రు. 15 చొప్పున ప్రిపర్మినెంట్ రిజిస్ట్రేషన్ కాలములో ఇన్‌టర్న్ ఇవ్వాలని పర్మినెంట్ రిజిస్ట్రేషన్ తర్వాత నెలకు రు. 250 ఇవ్వాలని రిజిస్ట్రార్లు మరియు కాజువాలిటీ స్టాఫ్‌కు రు. 375-25-425 వేతనం ఇవ్వాలని డిప్లొమాహోల్డర్లకు రెండు ఇంక్రిమెంట్లను ప్రారంభములో ఇవ్వాలని, డిగ్రీహోల్డర్లకు నాలుగు ఇంక్రిమెంట్ల ప్రారంభంలో ఇవ్వాలని ఈ కేంద్ర సమితి ఒకతీర్మానంలో కోరినది.

—

కరాచీలో ఎన్నికల కొట్లాటలో ఒకస్త్రీమృతి

పలువురికి తీవ్రగాయాలు

కరాచీ, డిసెం 29

పాలక ముస్లిం లీగ్ సమష్టి ప్రతిపక్ష అనుయాయుల మధ్య కరాచీలో జరిగిన సంఘర్షణ ఫలితంగా 55 ఏళ్ల వృద్ధస్త్రీ మరణించినది. పెక్కుమందికి గాయాలు తగిలినవి

తర్వాత అధికారులు కర్ఫ్యూవిధించారు పరిస్థితి తీవ్రంగా ఉండినది. అయితే కర్ఫ్యూ తొలగించిన తర్వాత ప్రశాంతత నెలకొన్నది.

కుమారి ఫాతిమాజిన్నా అనుయాయులు అలంకరించుకున్న బ్యానర్లను పాలక పక్షం వారి అనుయాయులు తొలగించడంలో ఘర్షణ పారంభమైనది.

ఈఘర్షణ జరుగుతుండగా ఒక బస్సుకు నిప్పంటించారు. రాళ్లువిసిరారు. పోలీసులు 8 గురిని అరెస్టు చేశారు.

—

తోడు జర్మన్ యువతులు చాలా తెలివైన వారని కూడా ఇప్పుడిప్పుడే తెలుసుకున్న అమెరికా జర్నలిస్టులు ఆశ్చర్యపోతున్నారు. అందమయిన చురుకైన ఇద్దరు మహిళలు-పాడ్డా హీరరు ఆనీమేరీ రెంజరులు ఇప్పుడు పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యులుగా వున్నారు ప్రపంచ సుందరిగా ఒకప్పుడు ఎన్నికైన పెటా షూమన్ ఇప్పుడు టి.వి-అనౌన్సరుగా వుంటూ వైద్య పరీక్షకు చదువుతూ వుంది.

పశ్చిమ జర్మనీ యువతులలో 20-40 సంవత్సరాలలోపు వయస్సుల వారిలో పెక్కుమంది ఏదో ఒక వృత్తిలో వుంటున్నారు పిల్లలపోషణ గృహ నిర్వహణతోడు అభిరుచికోసము ఏదో ఒక ఉద్యోగములో చేరతారు. అదీగాక పశ్చిమ జర్మనీ మహిళలు ఈనాడు తమ పొరుగు దేశీయులైన ఫ్రెంచి వనితలంటె హెచ్చుగా దుస్తులకు, అలంకరణలకు ఖర్చులు చేస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు

-యు- పి- ఎస్-

మహారాజశ్రీ కర్నూల్ డి. మున్సిఫ్ కోర్టులో
O. S. 213/64

మామిడేల రుక్మిణమ్మ భాస్కరయ్య భార్య
కుటుకుంద నంది కోట్కూరు తాలూకా } వాది
తెలికపల్లె విశ్వనాథశర్మ వెంకటకృష్ణయ్య
కొడుకు ఎస్ టి.ఆర్. 149 యాకుతపురా } ప్రతివాది

ప్రతివాదిపేర వాది 8-2-1962 తేదీన వ్రాయించి యిచ్చిన దానసెటిల్ మెంటు దస్తావేజు మోసమని తెల్లదని కనిపెట్టి రద్దు చేయవలెనని పై దావావాది దాఖలు చేసినది ప్రతివాది హాజరగుటకుగాను 4-1-65 తేదీకి వాయిదా వేసినారు. ప్రతివాదికి ఆహ్వానవున్న పై కోర్టులో తెల్పుకొనవలెను.

కర్నూలు
16-12-64 }
టి. కె. ఆర్. శర్మ
వాది అడ్వొకేటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ముషీరాబాద్, మెటీరియల్ స్టోర్స్‌నందు 1965 జనవరి 4,5 తేదీలు సోమ, మంగళవారములు మరియు విజయవాడ బస్ డిపోవద్ద జనవరి 7 తేదీ మంగళవారం ఉ॥ 9-0 గం॥ మోటార్ సైకిళ్లు వేలాది టైర్లు 900×20 మరియు 825×20 ఇతర సైజులలో గలవి ఫ్లాప్స్, ట్యూబులు, వందలాది ఉపయోగించబడిన ఇంజన్ ఆయిల్ ఖాళీ పీపాలు యథాస్థితి పద్ధతిలో బ్యాటరీస్ స్క్రాప్ 6 మరియు 12 వోల్టుల టన్నులలో స్క్రాప్ స్ప్రింగ్ బ్లేడ్స్, టన్నులలో అల్యూమినం స్క్రాప్, ఎం. ఎస్. స్క్రాప్, బ్రాస్ అండ్ అల్యూమినం బోరింగ్స్ పాత మోటారు విడిభాగములు బేరేడ్స్ విల్స్ పాప్లిన్‌తోసహా పెద్ద మొత్తములోగల డిల్‌వుడ్ స్క్రాప్, రద్దీబాగితం, పనిముట్లు, నిర్వహీయబడిన బస్‌బాడీలు అనేక వివిధ రకముల వస్తువులు అన్నియు యథాస్థితి పద్ధతిలో వున్నవే. నేడే తనిఖీ

జె మూసా అండ్ సన్స్
ప్రభుత్వ, పబ్లిక్, సెంట్రల్ రైల్వే అక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-(ఆం.ప్ర)
ఫోన్: 44111 గ్రామ్స్: అక్షనీర్స్

కార్యదర్శి కార్యాలయం
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
తేది: 28-12-64

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1965-66 సంవత్సరపు బడ్జెట్ అంచనాల గురించి స్టాండింగ్ కమిటి సిఫారసుల పరిశీలనకై చార్మినార్ మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 8-1-1965 శుక్రవారం సా॥ 8-0 గం॥ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశము జరుపబడును.

కార్యదర్శి

గోద్రెజ్ పవర్‌ఫుల్ సిలిండర్
మీరోక్ మేలిరకం తాళం



రూ. 4.25
(అమ్మకం పన్నులు అదనం)

సక్రమ పద్ధతిన, యంత్రాలపై వలువిధములైన, మేలిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారుచేసింది.

Godrej గోద్రెజ్ పవర్-సిలిండర్ సైకిల్ తాళం
చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత

సైకిళ్ళ తాళాలకు
నామం
గోద్రెజ్
లంగరు
మార్కు
శ్రద్ధగా గమనించండి
CL 1/12-62 (28 cm x 2) TEL.

కార్యదర్శి కార్యాలయం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 28-12-1964.

దిగువ నుదాహరించిన విషయముల చర్చించుటకుగాను దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 4-1-1965 సోమవారం సా॥ 3-0 గం॥ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాబోవు సమావేశము జరుపబడును.

1. ప్రయివేటు మార్కెట్ల క్రమబద్ధం మరియు నిర్వహణకు సంబంధించిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్- డ్రాఫ్టు- బైలాస్ తుదిఆమోదం కోరుట గురించి మున్సిపల్ కమిషనర్ నోటు.
2. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం యొక్క 521 వ సెక్షన్‌లో పేర్కొనబడిన అవసరములకు ఉపయోగించబడే ఆవరణల నిర్వహణ మరియు పర్యవేక్షణకు ఏర్పాటుకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్- డ్రాఫ్టు బైలాస్- తుది ఆమోదం కోరుటకు మున్సిపల్ కమిషనర్ నోటు.
3. కార్పొరేషన్ సమావేశములకు పౌరులు హాజరగుటకు ప్రవేశపుకార్డులు యిచ్చుటకు సంబంధించిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్- డ్రాఫ్టు బైలాస్ బైలా నెం 6 రద్దుపరుచుటకు చట్టంలో 588 (2) సెక్షన్ క్రింద తుదిఆమోదం కోరుటకు మున్సిపల్ కమిషనర్ నోటు.
4. స్టాండింగ్ కమిటీ సభ్యుల నియామకమునకు సంబంధించిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్- తుదిఆమోదం కోరుటకు మున్సిపల్ కమిషనర్ నోటు.
5. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1956 హైద్రాబాద్ చట్టం II) 1955 చట్టం బైలాస్ గురించి- కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశములకు సంబంధించిన డ్రాఫ్టు బైలాస్- ఆమోదంకు మున్సిపల్ కమిషనర్ నోటు
6. మున్సిపల్ మార్కెట్లకు సంబంధించిన చట్టం యొక్క 586 సెక్షన్ (28) (30) (31) మరియు (48) క్లాజుల కింద డ్రాఫ్టు బైలాస్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం బైలాస్ గురించి మున్సిపల్ కమిషనర్ నోటు.
7. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌చే సంస్థకు అసోసియేషన్లకు సహాయతానిధి మంజూరుకు (1956 హైద్రాబాద్ చట్టం II) హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం నిబంధనల గురించి- డ్రాఫ్టు నిబంధనల ప్రచురణ గురించి కమిషనర్ నోటు.
8. విద్యా ప్రచారకమిటీ తీర్మానం హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి సహాయతానిధి మంజూరికి దరఖాస్తునేసే ఏ సంస్థ లేక అసోసియేషన్ అయిన తప్పనిసరి రిజిస్ట్రేషన్‌కు కౌన్సిలర్ (శ్రీ) దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన (28-11-64 జనరల్ బాడీ తీర్మానం: నెం 165 ప్రకారం 7 వ అంశముతో సహా పరిశీలించుటకు.)

కార్యదర్శి.

తెలుపు
డెట్
శుభముగా
పుతుకులూ
తెల్లగాచేయును

తెల్లటి డెట్ మాత్రమే మీ బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మచ్చలు లేకుండాను శుభ్రముగా వుతుకును.

అదునిక డెట్ మాత్రమే...సునాయాసముగా, మీ బట్టల మన్నిక పోగొట్టకుండా అల్లాగ చేయును. తెల్లటి బట్టలు, నూలువి, నైలాన్‌లు, చేనేవి, రయాన్‌లు...అవి నిక తెల్లటి డెట్ వాటిని సునాయాసముగా, సురక్షితముగా, మచ్చలు లేకుండా వుతుకును

ఒక అరచార్చీరు నీళ్లకు రెండు లేక మూడు టేబుల్ స్పూన్‌ల డెట్ మాత్రమే చాలును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shilai SQM 19 Tel.

det
PROUD OF YOUR WASH

విదేశాలలో స్థిరపడాలని జపానీయుల ఆకాంక్ష

టోకియో, డిసెం 29

జపానీయులలో 52 శాతంమే స్వదేశంలో స్థిరపడదలుస్తున్నారు. 31 శాతం మంది విదేశాలలో స్థిరపడ ఉత్సహిస్తున్నారు ఇది ఈ మధ్య ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడయిన అంశం. బహుళ ప్రచారంగల జపాన్ వార్తాపత్రిక "అసాహిషింబున్" ఈ సమాచారాన్ని ప్రకటించింది. జపాన్ విద్యాధికులలో ఎక్కువ యోగ్యతలుకలవారు ఎరోపాలో స్థిరపడ దలుస్తున్నారట జపాన్ నుండి వెళ్ళిపోదలచిన వారిలో మూడు శాతం మాత్రమే ఏ ఇతర ఆసియా దేశంలోనయినా స్థిరపడదలుస్తున్నారు. ఒకశాతం మాత్రం ఆస్ట్రేలియా లేక న్యూజిలాండులో నివశించదలుస్తున్నారు.

17 శాతం జపానీయులు ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొనలేదు



హైద్రాబాద్-ఎ

గురువారం డిసెంబరు 31

405.4 మీ ఉ॥6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం 7-30 కెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె మ॥ 11-45 (విజయవాడ నుండి రిలే) 12-15 హైదరాబాద్ బి వలె 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 చిత్రసీమ 1-40 హిం-వా, 1-50 తె-వా 2-10 ఉ-హ, 2-20 రాజేన్ సర్కారు. క్లారినెట్ ఇమాయత్‌ఖాన్: సితార్ సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ బి వలె. 8-45 మెడొలిన్ బాదన్; నిలయ నిద్యాంసుడు 9-00 అం-వా, 9-15 ఉ-వా 9-30 హైదరాబాద్ బి వలె, 10-30 అం-వా, 10-35 హైద్రాబాదు బి వలె.

హైద్రాబాద్-బి

63.42 మీ (హైదరాబాద్ మాత్రమే) ఉ॥6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి,

60.12 మీ 8-00 హైదరాబాద్ ఎ వలె. 42.02 మీ -హైదరాబాద్ మాత్రమే- మ॥ 11-45 హైదరాబాద్ ఎ వలె 12-15 లలిత సంగీతం: కె. బి. కె. మోహన్‌రాజు బి. వసంత, పి-సావిత్రిదేవి 12-30 హైదరాబాదు ఎ వలె 1-00 పి. లీల 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయొలిన్ విలయవిద్వాంసులు 60 12 మీ సా॥6-00 హైద్రాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం [మద్రాస్ నుండి రిలే] 8-55 హైద్రాబాద్ ఎ వలె. 9-30 స్వంగీతోత్సవము, (మద్రాసు నుండి రిలే) 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే)

విజయవాడ

357.1 మీ. ఉ॥6-30 సుప్రభోదయం: ప్రసార విశేషాలు తిరుప్పావై, సప్తపది 6-40 అం-వా 6-45 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగంక దంబ కార్యక్రమము 7-30 మొహమ్మద్ ఖాసింసాహెబ్ క్లారినెట్ 8-00 అం-వా, 8-15 హ్రాంజలి 8-30 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ మ॥ 11-30 లలిత సంగీతము 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 గ్రామీణుల కార్యక్రమము -హైదరాబాద్ నుండి రిలే- 1-00 మొహమ్మద్ ఖాసిం సాహెబ్; క్లారినెట్ 1-30 గానసుధ 1-40 హిం-వా, 1-50 తె-వా సా॥6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 పత్రికాశాఖము -హైదరాబాదు నుండి రిలే- 6-20 గ్రామస్థుల రేడియోగ్రామ్ లలితకళా ప్రాథమిక సంగీతం ఎన్ నరోత్తమ రెడ్డి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతం విశేషాలు కమిటీ చేయగల నిన్న సాయం 7-30 సంగీతోత్సవం -మద్రాసు నుండి రిలే- 8-45. లలిత సంగీతం 9-00 అం-వా, 9-25 బి రామ సంగీతం 9-30 సంగీతోత్సవము, -మద్రాసు నుండి రిలే- 10-35 సంగీతోత్సవము 10-30 అం-వా.

తిరిగి కార్పొరేషన్ సమావేశంనుండి ప్రతిపక్షాల వాకౌట్

హైదరాబాద్, డిసెం 29

మునిసిపల్ కార్పొరేషన్‌లో ప్రతిపక్ష సభ్యులు నిన్నటి సమావేశము నుండి రెండుసార్లు వాకౌట్ చేశారు వారికి ఒకసారి సంయుక్త సోషలిస్టు నాయకుడు శ్రీ దేవేంద్రపురిగోస్వామి రెండవ పరియాయం నికింద్రాబాదుకు చెందిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీహరి నారాయణ నాయకత్వము వహించారు.

మేయర్ (శ్రీ) శ్యామరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. పౌరుల దుకాణాల వద్దకు క్రింద చేలాయించబడిన మొత్తమునుండి 5 వేల రూపాయలు మేయరు అభిప్రాయ సారము ఖర్చుపెట్టే పద్దుగా ప్రత్యేకింపు విషయములో జరిగిన చర్చలో మాట్లాడుతూ ఈ మొత్తాన్ని మరొక 4 వేలతో కలిపి 9 వేలకు పెంచాలని శ్రీ గోస్వామి సూచించగా కాంగ్రెస్ సభ్యులు దానిని వ్యతిరేకిస్తూ ఈ విషయమంతటినీ పార్టీ ప్రతిష్ఠ సమస్యగా చిత్రించినందుకు నిరసన తెలుపుతూ శ్రీ గోస్వామి వాకౌటు చేశారు. వారి వెంట యస్. యస్. పి సభ్యులు పజ్లీస్ ఇండిపెండెంటు సభ్యులు కూడా వెళ్ళారు.

నికింద్రాబాదు జనరల్ మార్కెటు ఇతర మార్కెట్ల అభివృద్ధికి సంబంధించిన తీర్మానముపై స్థాయీ సంఘ చర్చలో కాంగ్రెసు సభ్యుల చైతన్యని నిరసిస్తూ శ్రీహరి నారాయణ మరొక 12 మంది సభ్యులు వాకౌటు చేశారు వీరిలో అధిక సభ్యులు నికింద్రాబాదు నియోజకవర్గానికు చెందినవారు కొందరు హైద్రాబాదుకు చెందిన యస్. యస్. పి సభ్యులు కూడా ఉన్నారు.

శ్రీ సంజీవయ్యతో శ్రీ పాపయ్య భేటీ

భువనగిరి బూపల్పందిగా మంత్రికిఆహ్వానం

-గోలకొండపత్రిక విశేషం-

హైదరాబాదు, డిసెం 29

భువనగిరి జాతీయ హాట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాంగ్రెసు పాపయ్య నిన్న ఇక్కడ, కేంద్ర కార్మిక ఉపాధికల్పన శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను లేక్ వ్యూ అతిథి గృహంలో కలుసుకొని సంజీవ నగరు కాలనీ ప్రజలకష్టనిష్టురాలను వివరించారు.

భువనగిరి సంజీవనగరు కాలనీని సందర్శించడ రావలసినదిగా మంత్రిని ఆహ్వానించగా ఈసారి హైదరాబాదు వచ్చినప్పుడు వీలుచేసుకొన గలమని శ్రీ సంజీవయ్య వాగ్దానం చేశారని జాతీయ హాట్స్ యూనియన్ కార్యదర్శి తెలియజేశారు.

జాతీయ రక్షణనిధికి 45 వేలు

కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ సిబ్బంది విరాళం

న్యూఢిల్లీ, డిసెం 29

కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ఉద్యోగులు, ఈ శాఖల అధీనంలో పని చేస్తున్న సంస్థలవారు లిని నిన్న జాతీయ రక్షణనిధికిగాను 45 వేల రూపాయల్ని చెక్కురూపంలో ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి అందజేశారు

ఈ ఉద్యోగులు ఈవరకే మరో 45 వేల రూపాయలు స్వర్గీయ ప్రధాని నెహ్రూకే అందజేసిఉన్నారు.

కరీంనగరం జిల్లా పరిషత్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగం

కరీంనగరం, డిసెం 29

డిసెంబరు 24వ తేదీన కరీంనగరం జిల్లాపరిషత్ కమిటీ హాలులో జరిగిన జిల్లాపరిషత్తు సభ్యులు మరియు జిల్లా అధికారుల సమావేశములో ముఖ్యమంత్రి శ్రీ. బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు.

పథకాల ద్వారా ప్రభుత్వము ప్రజల అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు వివరించారు.

గ్రామాభివృద్ధికి సమితులు పరిషత్తులు సక్రమముగా నిజాయితీతో పని చేయాలని వారు ఉద్బోధించారు అవి సమితులకు అవసరమా అవసరమా అని నిర్ణయించిన జరుగుతున్న ఈ తరుణములో వాటిని సక్రమముగా ఉపయోగించవలెనని ఉద్బోధించారు.

పంచాయతీ సంస్థలలో జరుగుతున్న అలస్యాలను ముఖ్యమంత్రి విమర్శించారు. అధికారులు అధికారులు కలసి కట్టుగా పనిచేయాలన్నారు

శ్రీ వి. బి రాజుకూడా ఈ సమావేశములో ప్రసంగించారు.

రష్యా-చైనా వివాదాలు

తప్పకుండా పరిష్కరింపబడుతాయని సోవియట్ ఉప ప్రధాని

కైరో, డిసెం 29

సోవియటు యూనియన్ - చైనా అభిప్రాయాల మధ్య సయోధ్యను సాధించడానికి సాయశక్తులు తాము కృషి చేస్తున్నామని సోవియటు డిప్యూటీ ప్రధాన మంత్రి అలెక్సాండర్ షెలిపిన్ నిన్న ఇక్కడ చెప్పారు.

చైనా-రష్యా వివాదము తప్పకుండా పరిష్కరింపబడుతుందని ఆయన విలేఖరులకు చెప్పారు.

గత అక్టోబరులో రష్యా నాయకత్వములో వచ్చిన మార్పు ఫలితముగా చైనావల్ల సోవియటు విధానములో ఎలాంటి మార్పు రాలేదని ఆయన అన్నారు

మోటారు ప్రయాణాలు ఆరోగ్య పరిణామాలు

పశ్చిమ జర్మనీలో వైద్య పరిశోధనలు

హాంబర్గు, డిసెం 29

కార్లు నడపడంలో పడే నిరంతర శ్రమ, దృష్టి కేంద్రీకరణవల్ల ఆడినల్ గ్లాండ్స్ ద్వారా హార్మోన్స్ ఉత్పత్తి అధికంకాగలదని పరిశోధనల ద్వారా స్పష్టంగా తృప్తపడింది ప్రయివర్ల కంటె వాడితోటి ప్రయాణికులలో ఈ పరిణామం హెచ్చు అవిగు దెబ్బలకు దారితీస్తుంది గుండె జబ్బుల పరిశీలన, పరిశోధనకు సూపర్ సానిక్ తరంగాలను వినియోగించవచ్చునని కూడా తెలియవచ్చింది.

శరీరంలో కొన్ని రకాల హార్మోన్లను అడినల్ గ్రంథులు ఉత్పత్తి చేయగలవు కారు తోలడంలో నిరంతర శ్రమ, దృష్టి కేంద్రీకరణవల్ల హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుందని ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయంలో వైద్య కేంద్రంజరుపు చేసిన పరిశోధనలవల్ల ధృవపడింది. మామూలుగా కంటె కారు నడిపినప్పుడు ఇవి అరురెట్లు హెచ్చుగా ఉత్పత్తి కాగలవని తెలిసింది. అంతే కాదు. ఈ పెరుగుదల ప్రయివర్లలోకంటె తోడి ప్రయాణికులలో అధికం. ఇలా ఈ హార్మోన్లల సంఖ్య రక్త ప్రవాహంలో హెచ్చినప్పుడు, దాని వ్యతిరేక ప్రభావం గుండె మీద కనిపిస్తుంది అందువల్లనే గుండె జబ్బులు కలవారికి ఎర్లాంజెన్ వైద్య సంస్థ చేసిన పరిశోధనలవల్ల ఎంతో లాభముంది. కారు ప్రయాణంలో తోడి ప్రయాణికులమీద కూడా మానసిక వత్తిడి అధికంగా వుంటుంది. కనక, గుండెజబ్బు కలవారు కారును ఎక్కువ దూరంతోలడం, కారు ప్రయాణాలు చేయడం తగదన్న నమ్మకం ఇందువల్లనే హెచ్చుతున్నది.

వుర్జ్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో వైద్య కేంద్రంలో గుండెజబ్బుల పరీక్ష, పరిశోధనలకు ఇప్పుడు సూపర్ సానిక్ తరంగాలను వాడుతున్నారు. ఎడమ అరికల్‌కు, ఎడమ వెంట్రికల్‌కు మధ్యగావుండే మిట్రల్ వాల్వులోని చిటలనుగుర్తించడానికి ఈతరంగాలతో చేసేపరీక్ష సహాయకారి కాగలదని ధృవపడింది. ఈ రెండు అవయవాల సంహద్దులమీద సూపర్ సానిక్ తరంగాలు ప్రతిబింబించగలవు. కనక ఈ కొత్త పరిశీలన పద్ధతిని కనుగొనగలిగారు. దీనిని సూపర్ సానిక్ కార్డియోగ్రఫీ అంటున్నారు దీనిలో అనేక ప్రయోజనాలు వున్నాయి తీవ్రమైన వ్యాధిలోవున్న వారిని కూడా ఎన్ని దఫాలైనా దీనిలో పరీక్షించవచ్చు కార్డియక్ వాల్వులకు చేసిన ఆపరేషన్ ఫలితాలను నిరంతరం గమనించవచ్చు ఈ తరంగాల పద్ధతిని ఇంతవరకు మెదడులోని ప్రదేశాలను కనుగొనడానికి మాత్రమే వినియోగిస్తూ వచ్చారు.

ఆరేళ్ళలోపు పిల్లలు కూరగాయలతో అందులోను స్టీన్ నాచ్‌తో చేసిన కూరలతో భోజనంచేసిన తర్వాత హఠాత్తుగా జబ్బుపడడంకద్దు. ప్రమాదకరమైన ఇలాంటి అనేక కేసులువచ్చినందున పశ్చిమ బెర్లిన్‌లో వైద్య శిక్షణ సంస్థవారు ఈ వ్యాధి లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించారు. ఫలితంగా, పొలంలో నైట్రేటుకలిగిన అదుపు సంబంధి ఎరువులు సిద్ధమైన ఎరువులు వేసి కూరగాయలు పండించినప్పుడు, నైట్రేటు ఎక్కువగా నైట్రేట్ లవణాలను గ్రహించేస్తుంది స్టీన్ నాచ్ మొక్కలు ఈ లవణాలు స్వతహాగా ప్రమాదకారులుకారు. కాని పిల్లలకు ఉదరంలోని బాక్టీరియా వున్నప్పుడు ఈ నైట్రేటుకు లవణాలు నైట్రైట్‌లుగా మారి, రక్తాన్ని విషపూరితం చేయగలవు. రక్తంలోని ఎర్రకణాల రంగును మార్చివేయగలవు ఇది తీవ్రమైన జబ్బుగా మారి పిల్లలు విషగస్తులయ్యారు అనే అనుమానాన్ని కలిగిస్తుంది అందువల్ల ఆరేళ్ళలోపు వయస్సుగల పిల్లలకు స్టీన్ నాచ్, బీట్సు, కొన్ని రకాల క్యాబేజీలను ఏ రూపంలోను ఆహారంగా ఇవ్వరాదని పశ్చిమ బెర్లిన్ పిల్లల ఆసుపత్రిలోని డాక్టర్లు తల్లిదండ్రులందరికీ గట్టి హెచ్చరిక చేశారు.

(యు. పి. ఎస్.)

ఆంధ్రలో రెండవ పంటకు తుంగభద్ర నీరు

మైసూర్ ముఖ్యమంత్రి అభిప్రాయం

బెంగ్లూర్, డిసెం 29

తుంగభద్ర ప్రాజెక్టునుండి ఆంధ్రప్రదేశ్‌లో రెండవ పంటకు నీరు వదలడాన్ని గూర్చి కేంద్ర ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టరు కె. ఎల్. రావు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో చర్చించారు.

డాక్టరు రావు ఢిల్లీ వెళ్ళుతూ నిన్న ఇక్కడ ఆగారు.

తుంగభద్రలోని మిగులు నీరును ఆంధ్రలో రెండవ పంట పండించడానికై మైసూరు ప్రభుత్వం విడుదలకు సిద్ధంగానే ఉన్నదని ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ తాను పండించే వరి పంటలో కొంత మైసూరుకు రవాణా చేయాలని తాము కోరగలమని శ్రీ నిజలింగప్ప తెలిపారు. మైసూరు రాష్ట్ర అవసరాలు తీరగా మిగిలిన ఉమే ఆంధ్రకువదలబడుతుందన్నారు.

కృష్ణా గోదావరి నదీజలాల వివాదాన్ని చర్చించడానికై మైసూరు మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని జనవరి 15 వ తేదీన కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె. ఎల్. రావు ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్నారు.

కృషితో నాస్తిదుర్భిక్ష !

లాన్, డిసెం 29

పశ్చిమజర్మనీ పరిశ్రమలలో ఉత్పాదకశక్తి 1950 నుంచి నాటికి ఒక పని గంటకు 12 రెట్లు పెరిగిది. ఇందువల్ల శ్రామికులకు హెచ్చు ఆదాయం తక్కువ పనిగంటలు, కొనుగోలు శక్తి పెరుగుదల సిద్ధించిది. గ్రామికుడు ఒక కారును కొనుక్కోవాలనుకుంటే 1959లో 1610 గంటలు పని చేయవలసి ఉండగా ఈనాడు 1140 గంటలు పనిచేస్తే చాలు ఒకసీసా బీరు కోసము సగటున 10 నిమిషాలు రెండు బిస్కుటుకోసము 17 నిమిషాలు, కార్యకు టైలాస్ మేకోళ్లు కొనడానికి 45 నిమిషాలు, రెండు పౌనుల చెన్న కొనడానికి రెండు గంటలు ఒక రిఫ్రిజిరేటర్ కొనడానికి 96 గంటలు, ఒకటి టి. వి. సెట్టు కొనడానికి 250 గంటలు పనిచేయవలసి ఉంది. ఇందువల్ల శ్రామికుల తలసరి ఉత్పత్తి కూడా సగటున నూటికి 78 వంతులు పెరిగింది. (యు పి.ఎస్.)

షాద్‌నగర్ పాఠశాల వ్యవహారాలు

షాద్‌నగర్, డిసెం 29

షాద్‌నగర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య తలెత్తిన కలహాలు అధికారుల నిర్లక్ష్య చర్యల ఫలితంగా విద్యార్థులలో ఆందోళనకు దారితీసేవిగా పరిణమించినవి

నవంబరు 20వ తేదీన పాపమ్మ అనే ఒక ఉపాధ్యాయినిపై ప్రధానోపాధ్యాయుని సమక్షంలోనే ఇద్దరు ఉపాధ్యాయులు దాడి చేసినకున్నారు. దాలాశాంవరకు ఈ సంఘటనపై అధికారులు ఏచర్య గైకొనలేదు.

తిరిగి ఈనెల 23. తేదీన ఇలాంటి సంఘటనే జరిగింది. తత్ఫలితముగా తమకు అందిన విద్యాదులను పునస్కరించుకొని జిల్లా విద్యాశాఖాధికారి ఇక్కడకు విచారణకు వచ్చారు.

తగువిచారణ జరిపి నిందితులను శిక్షించక ఈ సంఘటనతో సంబంధము లేని మరికొందరు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖాధికారి బదిలీ చేశారని తెలుస్తున్నది. ఏ ఏర్పాట్లు లేకుండానే ఉపాధ్యాయులను బదిలీ చేయడములో విద్యార్థులకు, ప్రత్యేకించి పబ్లిక్ పరీక్షకు వెళ్ళనున్న హెచ్.ఎస్.సి. వారికి తీవ్రనష్టము ఏర్పడినదనీ. అందువల్ల సకాలములో తగుచర్యలు గైకొని అవసరమైన ఏర్పాట్లు జరుపవలెనో విద్యార్థులు సమ్మెకు దిగవచ్చునని తెలుస్తున్నది.

చిన్న పత్రికల సమస్యలపై నివేదిక

రాయ్‌పూర్, డిసెం 29

చిన్న వార్తాపత్రికల స్థితిగతుల విచారణ కమిటీ వచ్చే సంవత్సరం ఆగస్టులో దాని నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తుందని ఈ కమిటీ సభ్యుడు దుర్గాదాస్ నేడు తెలిపారు

సంపాదకుల సాక్ష్యం

భారత ప్రభుత్వం నియమించిన చిన్న వార్తాపత్రికల విచారణ సంఘం వారు దర్గాని దర్గా, రాజానందగామా వారపత్రికల సంపాదకుల సాక్ష్యాన్ని తీసుకున్నారు.

దుర్గు జిల్లా కలెక్టరు ఇతర అధికారు తోపాటు కిలాయి ఉక్కుకర్మాగారం జనరల్ మేనేజరు, పబ్లిక్ రిలేషన్స్ అధికారిని ఈ కమిటీ వారు ఇంటర్వ్యూ చేశారు.

ఈ కమిటీ సభ్యుల్లో శ్రీ దుర్గాదాస్, డి. ఆర్. ఖన్నా ఉన్నారు.

నేడే చూడండి

కమల్ : హైదరాబాద్
ప్యారడైజ్ : సికిందరాబాద్
రివబ్లిక్ ప్రొడక్షన్స్
బొబ్బిలి యుద్ధం
దర్శకత్వం: వి. రామారావు
సంగీతం: పెండ్యాల
పరిటాలవారు 8 ఆటలు:
2-00, 6-00, 9-30

నేడే చూడండి

బసంత్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 1-30, 5-45, 9-45
ఈస్ట్‌ఇండియా రిలీజ్.

అంజలి
సికింద్రాబాద్, ఫోన్: 72315.
ప్రతిరోజు ఉ॥ 10-30 కు
సుబోధ్ ముఖర్జీస్
"జంగ్లీ"
ఈస్ట్‌మన్ కలర్)
తా: షమ్మీకపూర్ సైరాబాను.
సంగీత: శంకర్ జైకిషన్.
రేట్లు: 40 పైసలు, 80 పైసలు రు. 1-20 మరియు 1-60.

ప్రతిరోజు సా॥ 2-30 మ్యాట్నీ
2 రోజులు మాత్రమే)
విజయకోట వీరుడు
(తెలుగు)
తా: జెమినీగణేశన్ వైజయంతిమాల,
రేట్లు. 60 పై. రు. 1-20, 1-60. 2-50.

నేటి రాత్రి

అమర్ టాకీస్ - చిలకలగూడ
ఆటలు: 6-00, 9-30

6వ సంయుక్త వారం
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్ట్‌మన్ కలర్)
తా: రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర. కె. చాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

8 వ సంయుక్త వారం
సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్:
ఏప్రిల్ ఫూల్
(ఈస్ట్‌మన్ కలర్)

తా: సైరాబాను, విశ్వజిత్, జయంత్, సజ్జన్, ఐ. ఎస్. జోహార్.
నిర్మాత, దర్శకుడు:
సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ జైకిషన్.
అశోక్ - హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
అశోక్ టాకీస్ - విజయవాడ
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి
జాయ్ ఫిల్మ్స్:
వీర భీమ్‌సేన్

తా: దారాసింగ్, ముంతాజ్, అనితా గుహ, మహిపాల్, సాహు మోడక్, రణ్‌ధావా. కింగ్ కాంగ్, టైగర్ జోగేంద్రసింగ్, సౌభాగ్యసింగ్, తివారి, సుమిత్రాదేవి.
దర్శకత్వం: చంద్రకాంత్.
సంగీతం: సి. రామ్‌చంద్ర.
దిల్లాడ్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
మరియు మార్కండేయ
వరంగల్
—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

శివ మహత్తర వారం
రంగ్‌లోక్స్ పౌరాణిక చిత్రం:
సంత్ జ్ఞానేశ్వర్ (హిందీ)
తా: సుధీర్‌కుమార్ బాబులు, సురేఖ, సులోచన, నాహుమోడక్.
రాయల్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. —విజయ రిలీజ్.

శివ సంయుక్త వారం
ఛాయాచిత్ర వారి
మంచి మనిషి
డైరక్టరీ
కె. ప్రత్యగాత్మ

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00 9-30
—వాణి రిలీజ్

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 28-12-64.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాబోవు సమావేశమున దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 31-12-1964 గురువారం ఉ॥ 11-0 గం॥ జరుపబడి దిగువ విషయములు చర్చించబడును.

18-11-64 ఎజెండా నెం 23 లోని 10, 11, 17, 26, 28, 35. నుండి 42, 45 నుండి 52, 54, 55 అంశములు.

20-11-64 ఏజెండా నెం: 25 లోని 56, 57 అంశములు.

కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్

డెహరాడూన్ రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో (పూర్వపు సైనిక స్కూల్) ప్రవేశమునకు హైదరాబాద్ (ఆం. ప్ర.) యందు 1965 ఫిబ్రవరి 18, 19 తేదీలలో నిర్వహించబడును.

డెహరాడూన్ రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీకి బాలుర ప్రవేశమునకు రాబోవు పరీక్షను కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైద్రాబాద్ నే హైదరాబాదులో 1965 ఫిబ్రవరి 18, 19 తేదీలలో నిర్వహించబడునని ఇందుమూలమున తెల్పనైనది. వ్రాత మరియు మౌఖిక పరీక్షలు రెండూ యీ పరీక్షలో కలిగియుండును.

తమ తల్లిదండ్రులు లేక గార్డియన్ ఆంధ్రప్రదేశ్‌లో నివాసము గలిగియున్నట్టి అభ్యర్థుల నుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ హైదరాబాదుకు కోరబడిన సర్టిఫికెట్లతో 15-1-1965 లోపు అందునట్లు పంపవలెను. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో ప్రవేశం పొందదలచిన వారు 1-7-1965 కు 11 సంవత్సరములు నిండియు, 12 సంవత్సరములు మించనట్టి వయస్సు కలిగి యుండవలెను. వయఃపరిమితిలో సడలింపులు లేవు. షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో ఇంతకు ముందు సంవత్సరమునకు రు. 1,500/- లకు బదులు రు. 750/- లకు రుసుము రేటు తగ్గించబడినది. దరఖాస్తు ఫారములు, శిక్షణ కోర్సుకు సంబంధించిన ఇతర వివరములు సమూనా ప్రశ్నపత్రములు మొదలగు వాటిని రిక్రూటిమెంట్ పైన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, జాంబాగ్, హైదరాబాదు నుండి పొందవచ్చును.

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

హైదరాబాద్, డిసెం 29

పశ్చిమ గోదావరిజిల్లా దోబాచెర్ల సమీపాన్నతా నెల 26 తేదీన జరిగిన ఒక లారీ ప్రమాదంలో 8గురు చనిపోయారని మరో ఆరుగురు గాయపడినారని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందినవార్త తెల్పింది.

తిరుపతి దేవస్థానం నిర్ణయంపై హర్షం

హైదరాబాద్, డిసెం 29

సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానంవారు యాదగిరి గుట్టపై శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం వద్ద సత్రాన్ని నిర్మించ నిర్ణయంగయితోనే వార్త ఇక్కడ భక్తులలో సంతోషానికి కారణమైనది.

ఈ సత్రం నిర్మాణాన్ని గురించి తిరుపతి దేవస్థానంతో కాసనసభ్యుడు శ్రీ కె. యస్. నారాయణ ఉత్తర ప్రత్యుత్తరాలు పాల్గొంటి యుండిరి.

శ్రీ సంజీవయ్యకు నేడే భాషానిలయంలో కృతి సమర్పణ

హైదరాబాద్, డిసెం 29

కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం సుల్తాన్ బజారులో సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసరు అంజన్ రచించిన "వాడీచలవ రహస్యము" కేంద్ర మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు అంకితం.

శ్రీ మాడపాటి హనుమంతరావు, దేవులపల్లి రామానుజరావు కృతిభర్త శ్రీ సంజీవయ్య, నిడదవోలు వెంకటరావు తదితరులు ప్రసంగిస్తారు. అధ్యక్షత సుదేశానిశేతన్.



కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 23 వ తేదీన గూడూరు గ్రామంలో మంచినీటి పరఫరా పథకాన్ని ప్రారంభించినప్పటి చిత్రం.

సింహళానికి రష్యా రెడ్‌క్రాస్ సహాయం

మాస్కో, డిసెం 29

సింహళంలో ఉప్పెన ప్రమాదము వల్ల నష్టపడినవారికి సహాయార్థము రష్యా రెడ్‌క్రాస్ సంస్థవారు నౌకల్లో మందులు, ఆహారం, వస్త్రాలు పంపుతున్నారు.

ఈ మధ్య వచ్చిన తుఫాన్‌కు నష్టపడినవారి సహాయార్థం నెదర్లాండ్సు రెడ్‌క్రాస్ సంస్థ కూడా 500 క్లాంకెటులను దాదాపు బదువేల డబ్బాల పిల్లలఆహారాన్ని సింహళానికి విరాళముగా ఇస్తున్నది-

మెదక్ జిల్లాలో చర్మ కార్మిక సంఘ భవననిర్మాణానికి పారంభోత్సవం

సంగారెడ్డి, డిసెం 29

చర్మ పారిశ్రామికుల సహకార సంఘ భవనానికి కొహీర్ గ్రామంలో జిల్లాకలక్టరు శ్రీ ఖాదర్ అలీ ప్రారంభోత్సవము జరిపారు. అక్కడి మునిసిపల్ కమిటీ అధ్యక్షులు గతకు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వము ఋణముగా ఇచ్చినటువంటి రూ. 11,812-55లతో ఈభవనము నిర్మించబడింది.

మలక్‌పేట కాలనీ సబ్‌పోస్టాఫీసు పై తరగతికి మార్పు

హైదరాబాదు, డిసెం 29

ప్రస్తుతమున్న మలక్‌పేట కాలనీ సబ్‌పోస్టాఫీసు బట్వాడా ఆఫీసుగా జనవరి 1 1965 నుండి మార్చబడునని పోస్టల్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈ ఆఫీసుకు హైదరాబాదు--86 అను డెలివరీ పోస్టల్ నంబరు నిర్ణయించబడింది.

ఈ ప్రాంతంలో ప్రస్తుతం "సహిఫా" సబ్ పోస్టాఫీసు హైదరాబాదు--24 ద్వారా బట్వాడా కాబడుచున్నది. ఈ కింద కనుపరచిన ప్రదేశములకు 1-1-65వ తేదీ నుండి హైదరాబాదు-86 పోస్టాఫీసుద్వారా బట్వాడా జరుపబడును.

మలక్‌పేటకాలనీ, పాతమలక్‌పేట, ఇందిరానగర్, కూర్మగూడ, గడ్డిఅన్నారం, సైదాబాదు, సైదాబాదుకాలనీ, దిల్‌సుఖనగరుకాలనీలు 1, 2, 3, సరోజనగర్ కాలనీ, ప్రాంతీయ సర్కులుకాలనీ, మూసారాంబాగ్, ఉదయనగర్, కలాదేరా, సి ఐ టి క్వార్టర్లు చంచల్‌గూడామినహా రైల్వేలైన్‌కు తూర్పున ఉన్న అన్ని ప్రదేశములు, పోలీసు అనుప్రతి, అంధ-మూగ-చెవిటి పాఠశాల, పోస్టాఫీసుల సీనియరు సూపరింటెండెంట్ కార్యాలయము, ఆర్.ఎం.ఎస్. ఆఫీసు-సీనియరు సూపరింటెండెంట్ కార్యాలయము.

పై పేర్కొనబడిన ప్రదేశములందున్నవారు తమకు పంపబడు జాబుల చిరునామాలో హైదరాబాదు-86 అను బట్వాడా పోస్టల్ నంబరు వ్రాయవలసినదిగా తమకు ఉత్తరాలు వ్రాసే వారికి తెలుపవలసినదిగా కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సభ్యుని ఎన్నిక

కరీంనగరు, డిసెం 29

ఇటీవల హుజూరాబాదుతాలూకా గ్రామసర్ పంచుల సమావేశం హుజూరాబాదులో గల జూనియరు బేసికు పాఠశాలలో జరిగినది. హుజూరాబాదు పంచాయతీసమితి ఎక్జిక్యుటివ్ ఆఫీసరు సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

హుజూరాబాదు తాలూకా సర్ పంచుల పక్షమున కరీంనగరు జిల్లా లోకల్ బైజరీ అథారిటీకి కోరపల్లి గ్రామ సరపంచు గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

కరీంనగరుజిల్లా గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ బి. వేంకటరామారావు ఈ సమావేశములో ప్రసంగించారు.

హుజూరాబాదు గ్రామ సరపంచు శ్రీ జగన్నాథరావుడు, కె. బి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ప్రసంగించారు.

గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం

ఇటీవల కరీంనగరుజిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం జిల్లా గ్రంథాలయ సంఘ కార్యాలయంలో జరిగినది. సంఘ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ బి. వేంకటరామారావుగారధ్యక్షత వహించారు. సంగీత విద్వాంసులు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, శ్రీ చిలుకలపూడి వెంకటేశ్వరశర్మ, అఖిలభారత సర్వసేవా సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ వల్లభస్వామి, శ్రీ అంజేకరు ప్రభృతుల మృతులపట్ల సంతాపం ప్రకటించబడెను.

సేతు సముద్రం ప్రాజెక్టుకు వెంటనే అడ్వాన్స్ మంజూరి

కేంద్రార్థిక మంత్రి శ్రీ టి.టి.కె. ఒప్పుకున్నట్లు మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడి

మధురై, డిసెం 29

ధనుష్కోటి ఉప్పెనవల్ల నష్టపోయి నిరాశ్రయులయిన వారందరికి పునరావాసం, ఉపాధికల్పనలనిమిత్తం నాల్గో పరిణామికకు కేటాయించిన సేతు సముద్రము ప్రాజెక్టును తక్షణమే చేపట్టడానికి జనవరిలోనే అడ్వాన్స్‌మంజూరీ ఇప్పించడానికి కేంద్రార్థిక మంత్రి శ్రీ టి.టి.కె. అంగీకరించినట్లు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు తెలియజేశారు.

ఈ ప్రాజెక్టుకి దక్షిణమండపంపైపు ఒకటెట్టి (సముద్రంలోకి పొడవుగా కొంతదూరం వారధివంటి వేదిక), పాంబన్ వైపు మరో టెట్టి రైల్వేశాఖ నిర్మిస్తుంది. రెండువైపులా పనివారి శిబిరాలు ఏర్పాటవుతాయి.

నేడు రామేశ్వరం దీవినుండి మండపానికి లోటునర్వీసు ప్రారంభమైంది. పాంబన్ నుండి రామేశ్వరానికి రైళ్లు కూడా నడుస్తున్నాయి. హెలికాప్టరులో రామేశ్వరంచేరి నేడు శ్రీ భక్తవత్సలం రామలింగేశ్వరునికి పూజా బిళాలు కానించారు. రామేశ్వరము, ధనుష్కోటిమధ్య గట్టిరోడ్డు నిర్మాణానికి కూడా మద్రాసు ప్రభుత్వం తలపెట్టినట్లాయన చెప్పారు.

రామేశ్వరం నుండి మధురకు తిరిగి వచ్చిన శ్రీ భక్తవత్సలం విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ ఉప్పెనవల్ల ఘోరముగా నష్టపోయిన జాలరులకు పునరావాసం కల్పించడానికే 65 లక్షలు వ్యయమౌతుందన్నారు. రామేశ్వరములో ఇప్పటికీ రోజూ వెయ్యిమంది నిర్వాసులకు అన్నదానం అగుచుందన్నారు. ఇందుకై గ్రామదేవస్థానం నుండి నెలకు రు. 5 వేలు విలువచేసే సంభారాలు పంపడానికి ఏర్పాటయింది. మండపంలో కూడ రోజూ 1600 మందికి అన్నదానం జరుగుతున్నది.

మొదటిపేజీ తరువాయి

బడింది. పట్టణాలలోని ఆస్తుల కూడా సీలింగు విధించాలనీ లాగే పరిశ్రమలలో అత్యధికాదాయంతెచ్చు కొనేవ్యక్తి వేతనం అరికట్టువ వేతనానికి పదిరెట్లకన్న ఉండరాదనినిలం చాలనీ ఇంతోతీర్మానం నిశారు-

వ్యవసాయ విధానానికి చెందిన తీర్మానంలో ఆర్థికంటే భూస్వామ్యం రద్దుకావాలనీ ఋణాలుఇచ్చి అయినా కౌలుచేసే రైతులే భూములు కొనుక్కొనేట్లు సాయపడాలనీ మైనరు ఇరిగేషన్‌కు సంప్రదాయమివ్వాలనీ పెట్టిలైజర్లుగా గ్రామీణ సహకార సంఘాలు ప్రోత్సహించబడాలనీ ధాన్యోత్పత్తిదెబ్బతీయకుండా వాణిజ్య పంటలు అనుమతించబడాలనీ కోరబడింది- ఈ తీర్మానాన్ని శ్రీ కె. నరసింగరావు ప్రతిపాదించారు-

ఢిల్లీలో కేంద్ర ఐ. ఎస్. టి. యు. సి. కార్యాలయ భవనాన్ని లక్షన రవ్యయంతో నిర్మించడానికి కూడా తీర్మానించారు. ఇందుకు 89 వేలు ఈవరకే పోగై ఉన్నాయి. హరిహర భాగ్య శాస్త్రి స్మారక ప్రత్యేక నిధిగా మరో 46 వేలు జమ అయి ఉన్నాయి.

హైదరాబాదు, డిసెం 29

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి స్టేట్ మంత్రి డా॥ కె. ఎల్. రావు 1965 జనవరి 4వ తేదీన ఉదయం 9-25 గంటలకు ఢిల్లీనుంచి విమానములో హైదరాబాదు వస్తారు. అదే రోజు ఉదయం 11 గంటలకు విమానములో బైలుదేరి విజయవాడవెళ్తారు. హైదరాబాదులో ఆయన కేఎ్యూ అతిథిగృహంలో బసచేస్తారు.

దివాన్ దేవిడివద్ద 2 రోజుల గొప్ప వేలం

1965 జనవరి 10, 11 తేదీలు

ఆది, సోమవారములు

నిజామియా అబ్జర్వేటరీ డైరెక్టర్ కీ॥ శే॥ డాక్టర్ చాన్ మరియు హైదరాబాదు ప్రముఖులు సేకరించిన విలువైన వస్తువులు వివరములకై ఎదురుచూడండి.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 44111

శాంతినికేతన్ నుండి

రవీంద్ర సంగీత, నృత్యములు

రవీంద్ర భారతి నెలసరి కార్యక్రమం

1965 జనవరి 5 వ తేదీ మంగళవారం సా॥ 6-30 గంటలకు

ప్రవేశరుసుము:
రు. 5, 3, 2, 1

గమనిక: నెలసరి కార్యక్రమాల వివరం పత్రికలకు మరియు 1, 2 తరగతులకు 3-1-65 నుండి రిజర్వేషనులు.

1-1-1965 ఉదయం 11 గం॥ విడుదల



దీపక్ - అలంకార్ - శ్రీనివాస్
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

జనవరి 1 శుక్రవారంనుండి 8 ఆదివారంవరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

అడ్వాన్సు బుకింగ్

దీపక్ (హైదరాబాద్) లో ఉ॥ 11-00 గం॥ నుండి మ॥ 1-00 వరకు
అలంకార్ (సికింద్రాబాద్) లో ఆటల సమయములలో మాత్రమే.

ఇటలీ నూతన అధ్యక్షుడు

సారాగాట్ ఎన్నిక

రోమ్, డిసెంబరు 29

పదేళ్ళ పదవీకాలానికి గాను ఇటలీ నూతనాధ్యక్షుడుగా 66ఏండ్ల వయస్సు గల సోషిమన్ డెమోక్రటికు నాయకుడు, విదేశాంగమంత్రియైన గుసెప్పీ సారాఘాటు ఎన్నుకోబడినారు.

గత పదమూడు రోజులుగా తమ మధ్య కొనసాగుతున్న ఎన్నికలప్రతిష్టంభన కమ్యూనిస్టులు, నిన్న సోషలిస్టులు సారా గాటునులబర్పడముతో తొలగిపోయినది.

చైనాపై ఇండియా ఎదురుదెబ్బతీయగలదు

కేంద్ర రక్షణమంత్రి ప్రకటన

హోర్‌మల్, డిసెం 29

చైనా భారతదేశం మీద మళ్ళీ దాడికి దిగితే మనకుగల రక్షణ బలాన్నంతా వినియోగించి ఎదురుదెబ్బ తీయగలమని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రకటించారు

భారతదేశం స్వయం రక్షణార్థం పోరాడి దాడిదారులపై ప్రతీకారాన్ని తీర్చుకోగలదని శ్రీ చ్యవన్ పేర్కొన్నారు. ఇక్కడ గతరాత్రి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ మధ్య కాలు జరిపిన సోవియట్ యూనియన్, బ్రిటన్ పర్యటనల ప్రస్తావించారు. ఈ రెండు దేశాలు ఇండియాకు సైనిక సామగ్రిని సరఫరా చేయుటకు వాగ్దానమిచ్చాయని తెలిపారు.

ధనుష్కోటి ప్రమాదంపై విచారణ

ఐ.ఎన్.టి.యు.సి. డిమాండు

హైదరాబాద్, డిసెం 29

దేశంలో వాతావరణ పరిశోధనకు సమాచారానికి తగినన్ని కేంద్రాలు అధునాతన శాస్త్రీయ సంపత్తితో పని చేస్తున్న తరుణంలో కూడా ధనుష్కోటి ఉప్పెన ప్రమాదం ముందుగా పసికట్టలేకపోవడాన్ని సవాలుచేస్తూ ఈ ప్రమాదాన్ని గురించి తుణ్ణముగా విచారణ జరిపించాలని ఐ.ఎన్.టి.యు.సి. విషయ నిర్ణయసభ నేడిక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అధ్యక్షుడు శ్రీ శాశీనాథరావుపాండే ప్రతిపాదించిన ఈతీర్మానంకు గీవంగా ఆమోదించబడింది.

నెహ్రూ స్మారకనిధికి యావచ్ఛక్తి వినియోగించి విరాళాలు సమకూర్చవలసిందిగా కార్మిక జనతను కోరుతూ తీర్మానం చేశారు.

ఐ.ఎన్.టి.యు.సి. స్థానకుల్లో ఒకరు మాజీ అధ్యక్షుడునైన స్వర్గీయ అంబేద్కర్‌కు తగురీతిని స్మారక చిహ్నము నిర్మించేందుకు ఉదారంగా కార్మికలోకం విరాళాలిచ్చి ముందుకు రావాలనికోరుతూ విషయ నిర్ణయసభ మరో తీర్మానాన్ని కానించింది. శ్రీ ఖండూభాయి దేశాయి ప్రతిపాదించగా ఈ తీర్మానాన్ని డా॥ మేల్కోటే బలపరిచారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రేపు పాయంత్రము ఐ.ఎన్.టి.యు.సి. 15వ మహాసభను ప్రారంభించడానికి ఉదయమే ఢిల్లీనుండి వస్తారు. వారికి విమానాశ్రయములో ఘనస్వాగతం ఇవ్వాలనీ రేపు మధ్యాహ్నం 2 గంటల నుండి గాంధీ భవన్ వద్ద ప్రారంభమయ్యే అధ్యక్ష ఊరేగింపులో కార్మిక ప్రజలందరూ పాల్గొనాలనీ రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు నేడొక విజ్ఞప్తిచేశారు.

కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సభ్యుని ఎన్నిక

కరీంనగరు, డిసెం 29

ఇటీవల హుజూరాబాదుతాలూకా గ్రామసర్ పంచుల సమావేశం హుజూరాబాదులో గల జూనియరు బేసికు పాఠశాలలో జరిగినది. హుజూరాబాదు పంచాయతీసమితి ఎక్జిక్యుటివ్ ఆఫీసరు సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

హుజూరాబాదు తాలూకా సర్ పంచుల పక్షమున కరీంనగరు జిల్లా లోకల్ బైజరీ అథారిటీకి కోరపల్లి గ్రామ సరపంచు గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

కరీంనగరుజిల్లా గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ బి. వేంకటరామారావు ఈ సమావేశములో ప్రసంగించారు.

హుజూరాబాదు గ్రామ సరపంచు శ్రీ జగన్నాథరావుడు, కె. బి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ప్రసంగించారు.

గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం

ఇటీవల కరీంనగరుజిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం జిల్లా గ్రంథాలయ సంఘ కార్యాలయంలో జరిగినది. సంఘ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ బి. వేంకటరామారావుగారధ్యక్షత వహించారు. సంగీత విద్వాంసులు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, శ్రీ చిలుకలపూడి వెంకటేశ్వరశర్మ, అఖిలభారత సర్వసేవా సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ వల్లభస్వామి, శ్రీ అంజేకరు ప్రభృతుల మృతులపట్ల సంతాపం ప్రకటించబడెను.

దర్శించండి:

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్

1964 డిసెంబరు 30 తేదీనుండి 1965 ఫిబ్రవరి 10 వరకు

(రజతోత్సవ సంవత్సరం)

నేడే సా॥ 4-45కు గొప్ప ప్రారంభం

కేంద్ర హోం వ్యవహారాల మంత్రి

శ్రీ గుల్జారీలాల్ నందాచే ప్రారంభోత్సవం జరుపబడును

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించెదరు

(EX-65-7)

అమ్మకం ప్రకటన

కామారెడ్డి డివిజనులోని బీడి ఆకుల యూనిట్లను 1965వ సంవత్సరానికి కామారెడ్డిలోని డివిజనల్ అటవీ కాళాధికారి, కామారెడ్డిలోని ధర్మశాలలో 1965 జనవరి 12 వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తారు. ఈ విషయంలో ఆసక్తిగల వ్యక్తులు పూర్తి వివరాలను కామారెడ్డి డివిజనల్ అటవీకాళాధికారి నుంచి స్వయంగా వెళ్ళిగాని, లేదా పోస్టు ద్వారాగాని పొందవచ్చును.

(సం) ఎహెచ్. మూస్వీ
డివిజనల్ అటవీకాళాధికారి,
కామారెడ్డి.

స్థలం: ధర్మశాల,
కామారెడ్డి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

ఎం. సి. హెచ్. 8 వ టాస్క్ సర్కిల్ కార్యాలయానికి చెందిన బిల్ కలెక్టర్ శ్రీ ఎస్. పెంచాస్ అధీనంలో ఉన్న నం. 2759 అస్తిపన్ను రసీదు పుస్తకం కనిపించడం లేదని ఇందు మూలముగా ప్రజలకు తెలియచేయడమవుతున్నది.

సీరియల్ నం. 56 నుండి 100 వరకు గల ఖాళీ రసీదులతో కనపడకుండా పోయిన ఆ నం. 2759 రసీదు పుస్తకములోని ఆ రసీదులు యిందు మూలముగా రద్దు చేయబడినవి. వాటిని ఎవరైనా వాడుకచేస్తే అక్రమము, మోసముగా పరిగణింపబడుతుంది. కార్పొరేషన్ వాటి బాధ్యత వహించదు.

ఈ పేర్కొన్న నంబరు రసీదు పుస్తకములోని రసీదులను యెవరూ స్వీకరించవలదని ప్రజలను హెచ్చరించడమవుతున్నది. ఆ రసీదు పుస్తకము దొరికితే తక్షణమే ఎం. సి. హెచ్. అసెసర్ అండ్ కలెక్టరుకు లేదా ఎం. సి. హెచ్. నం. 8 సర్కిల్ సుల్తాన్ బజారులోని అసిస్టెంట్ అసెసర్ అండ్ కలెక్టరుకుగాని అందజేయవలసిందిగా కోరబడుతున్నది.

(సం) అజిత్‌సింగ్ ఐ. ఎ. ఎస్.
కమీషనర్

Edited Printed and Published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publication Ltd, Golkonda Printing Press
Hyderabad- (A. P.)